

# ఎల్లో సింగం
YELLOW SINGAM




డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 284 | పేజీలు 16 | వెల 4/- | శనివారం 11 అక్టోబర్ 2025


# రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు గ్రీన్‌సిగ్నల్

*- కేబినెట్ సమావేశంలో అమోదం తెలిపిన మంత్రిమండలి*

- 78,000 కొత్త ఉద్యోగాలకు తలుపులు తెరుస్తోంది!
- విశాఖలో రూ.87 వేల కోట్ల డేటా సెంటర్ హబ్
- పర్యాటక రంగానికి భారీ మద్దతు - లగ్జరీ హెూటళ్లు, రిసార్ట్స్
- గ్రామ పంచాయతీలలో 48 ఏళ్లలో అతిపెద్ద సంస్కరణ
- ఆహార ప్రాసెసింగ్ రంగంలో కొత్త అవకాశాలు
- పరిశ్రమల, ఐటీ, ఎనర్జీ రంగాల్లో వేగవంతమైన అభివృద్ధి
- అమరావతిలో రాజభవన్ నిర్మాణం, సౌకర్యాలు మెరుగుపరచడం
- ఏపీ టూరిజం పాలసీ 2024-29: పెట్టుబడులకు సింగిల్ విండో సౌకర్యం
- కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన మంత్రి కొలుసు




*ఏపీ మంత్రిమండలి ఆమోదించిన రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. డేటా సెంటర్లు, ఫ్యాక్టరీలు, టూరిజం ప్రాజెక్టులు సహా అనేక రంగాల్లో భారీ పెట్టుబడులు, 78,000కు పైగా ఉద్యోగాల సృష్టి – ఇది అభివృద్ధి వైపు వేగంగా అడుగులు వేస్తున్న విజయపు ప్రస్థానం. గ్రామ పంచాయతీల పునఃవిభజన, సౌకర్యాల విస్తరణ, టూరిజం రంగానికి అంతర్జాతీయ బ్రాండ్ల ఆకర్షణతో ఏపీ కొత్త శకానికి నాంది పలికింది. ఈ నిర్ణయాలు రాష్ట్రాన్ని పెట్టుబడిదారులకు గమ్యస్థానంగా, యువతకు అవకాశాల హబ్‌గా మార్చనున్నాయి.*

# పోర్టులు అభివృద్ధికి గేట్‌వే: సీఎం




- ఇథనాల్ ప్లాంట్‌తో రైతులకు లాభం
- పర్యావరణం + ప్రగతి = చంద్రబాబు దృష్టి
- గోవులను కాపాడుతూ విద్యుత్ ఉత్పత్తి!
- నంద గోకులం స్కూల్.. ఆశకు చిరునామా
- 2047 లక్ష్యం: ఏపీ దేశానికి నాయకత్వం!
- విశ్వసముద్ర గ్రూప్ ప్రాజెక్టులను ప్రారంభించిన ముఖ్యమంత్రి



*మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కుమారుడు సందీప్ వివాహ వేడుకకు హాజరై.. వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు నాయుడు.*

# సూపర్ జీఎస్‌టీతో సేవింగ్స్‌కి కొత్త శకం!

- జీఎస్‌టీ మారింది.. మీ సేవింగ్స్ పెరిగింది!
- 16న ప్రధాని మోదీ విజయోత్సవ సభ
- సేవింగ్స్‌కు సక్సెస్ గ్యారెంటీ
- విజయోత్సవ సభకు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్ హాజరు



- 98,000 పైగా అవగాహన కార్యక్రమాలు
- నూతన జీఎస్‌టీతో ఆటో, రీటైల్, హెల్త్ సెక్టార్లకు ఊపిరి
- 16న ప్రారంభం.. 19 వరకు షాపింగ్ ఫెస్టివల్స్‌తో ప్రజల పండుగ

# 13, 14 తేదీల్లో ఢిల్లీకి సీఎం చంద్రబాబు

**- మంత్రి లోకేశ్‌లో కలిసి పర్యటన**

**అమరావతి, అక్టోబర్ 10(ఎల్లో సింగం):**

ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఈనెల 13, 14 తేదీల్లో ఢిల్లీలో పర్యటించనున్నారు. 14న గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్‌తో డేటా సెంటర్ ఏర్పాటుపై ఒప్పందం కుదుర్చుకోనున్నారు. రూ.84 వేల కోట్లతో విశాఖలో దీన్ని ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్, చంద్రబాబు, లోకేశ్ సమక్షంలో ఒప్పందం జరగనుంది. ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీని సీఎం చంద్రబాబు కలిసే అవకాశముంది. 13న ఉదయం రాజధాని అమరావతిలో సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం లోకేశ్‌తో కలిసి ఢిల్లీ బయలుదేరి వెళ్తారు.

# రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు గ్రీన్‌సిగ్నల్

## - కేబినెట్ సమావేశంలో అమోదం తెలిపిన మంత్రిమండలి






- రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు గ్రీన్‌సిగ్నల్
- కేబినెట్ సమావేశంలో అమోదం తెలిపిన మంత్రిమండలి
- 78,000 కొత్త ఉద్యోగాలకు తలుపులు తెరుస్తోంది!
- విశాఖలో రూ.87 వేల కోట్ల డేటా సెంటర్ హబ్
- పర్యాటక రంగానికి భారీ మద్దతు - లగ్జరీ హొటళ్లు, రిసార్ట్స్
- గ్రామ పంచాయతీలలో 48 ఏళ్లలో అతిపెద్ద సంస్కరణ
- ఆహార ప్రాసెసింగ్ రంగంలో కొత్త అవకాశాలు
- పరిశ్రమల, ఐటీ, ఎనర్జీ రంగాల్లో వేగవంతమైన అభివృద్ధి
- అమరావతిలో రాజభవన్ నిర్మాణం, సౌకర్యాలు మెరుగుపరచడం
- ఏపీ టూరిజం పాలసీ 2024-29: పెట్టుబడులకు సింగిల్ విండో సౌకర్యం
- కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన మంత్రి కొలుసు

**అమరావతి, అక్టోబర్ 10(ఎల్లో సింగం):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కొత్త పునాది వేస్తున్న భారీ నిర్ణయాలను తీసుకుంది. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 78,771 ఉద్యోగ అవకాశాలు సృష్టించబడనున్నాయి. ఈ విశేష నిర్ణయాలను మంత్రి పార్థసారథి కొలుసు మీడియాకు వివరించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతుండగా, వాటి కోసం పెట్టుబడులను సమకూర్చడంలో కీలకమైన నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. ముఖ్యంగా విశాఖలో రూ.87 వేల కోట్లతో డేటా సెంటర్ల ఏర్పాటు, గూగుల్ డేటా సెంటర్కు 480 ఎకరాల భూమి కేటాయింపు, ప్రకాశం జిల్లా దొనకొండలో బీడీఎల్ పరిశ్రమ స్థాపనకు రూ.1,200 కోట్లతో గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఈ ప్యాకేజిలో భాగంగా ఉన్నాయి.

అలాగే, అనకాపల్లి, పనాడు, గుడిపల్లి, టేకులోడు ప్రాంతాల్లో కొత్త పరిశ్రమల స్థాపనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులకు రూ.5,800 కోట్ల పెట్టుబడి ఖర్చవుతుండగా, 6,646 మంది కొత్త ఉద్యోగాలు వస్తాయని మంత్రి కొలుసు తెలిపారు.

గ్రామ పంచాయతీల పునర్వర్గీకరణకు సంబంధించిన విప్లవాత్మక నిర్ణయాన్ని కూడా ఈ సమావేశంలో తీసుకున్నారు. ఇప్పటి వరకు 7,244 గ్రామ పంచాయతీ క్లస్టర్లను రద్దుచేసి, 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా భావించి, వాటిని నాలుగు గ్రేడ్లుగా విభజించనున్నారు. పంచాయతీ కార్యదర్శుల పదవులను పంచాయతీ అభివృద్ధి అధికారులుగా పునర్నామకరించి, సిబ్బంది విభాగంలో మరింత శక్తివంతమైన మార్పులు చేపడుతున్నారు.

పర్యాటక రంగ అభివృద్ధికి ముఖ్యమైన ప్రాధాన్యతను కేటాయిస్తూ, రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి హెరీటళ్లు, లగ్జరీ రిసార్టులు, కాన్వెన్షన్ సెంటర్లు నిర్మాణం ప్రారంభం కానున్నాయి. అమరావతి, విశాఖ, అరకు, శ్రీశైలం, తిరుపతి వంటి ప్రధాన పర్యాటక కేంద్రాలలో భారీ పెట్టుబడులు ప్రవేశపెట్టడం ద్వారా పర్యాటక రంగానికి కొత్త గమ్యం ఏర్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

సౌరశక్తి, పంప్డ్ స్టోరేజ్, ఆహార ప్రాసెసింగ్ వంటి రంగాల్లోనూ కొత్త ప్రాజెక్టులకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఇవి కూడా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి పెద్దగా తోడ్పడతాయని మంత్రులు తెలిపారు.

ఇంకా ముఖ్యంగా, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలకు ప్రత్యేక ప్రోత్సాహక ప్యాకేజీలు అందించడం ద్వారా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందనున్నాయి. రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్, గోద్రేజ్ ఆగ్రోవెట్, సోయా ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీలకు భూమి కేటాయించి, కోట్ల కోట్లు పెట్టుబడులు పెట్టేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

ఈ అన్ని నిర్ణయాలు ఏపీని ఆర్థికంగా మరింత బలపరచడంతో పాటు, సుస్థిర అభివృద్ధికి దారితీస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. పర్యావరణం, సామాజిక సంక్షేమం పరిరక్షణతో పాటు పారదర్శకతపై కూడా ప్రత్యేక దృష్టి సారించి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొలుసు స్పష్టం చేశారు.

ఏపీ కేబినెట్ ఈ సారి తీసుకున్న ఈ నిర్ణయాలు రాష్ట్రాన్ని అభివృద్ధి దారిలో నిలబెట్టే కీలక మైలురాయి అయిపోయాయి. పెట్టుబడుల వర్షం, ఉద్యోగ సృష్టి, పరిశ్రమల పునరుద్ధరణ ద్వారా రాష్ట్రం కొత్త శిఖరాలను అధిరోహించనుందని అంచనా వేయవచ్చు.

# పోర్టులు అభివృద్ధికి గేట్‌వే: సీఎం

- ఇథనాల్ ప్లాంట్‌తో రైతులకు లాభం
- పర్యావరణం + ప్రగతి = చంద్రబాబు దృష్టి
- గోవులను కాపాడుతూ విద్యుత్ ఉత్పత్తి!
- నంద గోకులం స్కూల్.. ఆశకు చిరునామా
- 2047 లక్ష్యం: ఏపీ దేశానికి నాయకత్వం!
- విశ్వసముద్ర గ్రూప్ ప్రాజెక్టులను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**నెల్లూరు, అక్టోబర్ 10(ఎల్లో సింగం):**

పోర్టులు, ఎయిర్‌పోర్టులతో రాష్ట్రం ఆర్థికాభివృద్ధి సాధిస్తోందని సీపం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని ఈదగాలిలో విశ్వసముద్ర గ్రూపునకు చెందిన వివిధ ప్రాజెక్టులను శుక్రవారం ప్రారంభించారు. ఇథనాల్ ప్లాంట్, నంద గోకులం లైఫ్ స్కూల్, సేవ్ ద బుల్, పవర్ ఆఫ్ బుల్ ప్రాజెక్టులను సీఎం ప్రారంభించి.. పరిశీలించారు. నంద గోకులం లైఫ్ స్కూల్ విద్యార్థులతో చంద్రబాబు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. “నెల్లూరు జిల్లాలో ఇప్పుడు పెద్దఎత్తున మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులతోపాటు.. కీలక పరిశ్రమలు వచ్చాయి. కృష్ణపట్నం, రామాయపట్నం, దుగరాజపట్నం పోర్టులు జిల్లా అభివృద్ధికి కీలకంగా మారతాయి. దగదర్తి విమానాశ్రయం త్వరలోనే వస్తుంది. బీపీసీఎల్ గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ, క్రిబ్ కో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ కూడా రాబోతున్నాయి. రాష్ట్ర ప్రగతిలో.. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో నెల్లూరు జిల్లా కీలక పాత్ర పోషిస్తోంది. ఇదే సమయంలో జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం లేదు. సోమశిల, కండలేరులాంటి మంచి ప్రాజెక్టులు నెల్లూరు జిల్లాలో ఉన్నాయి. 150 టీఎంసీ నీళ్లు ఈ రెండు ప్రాజెక్టుల్లో ఉంటాయి. భవిష్యత్తులో నీటి కొరత లేకుండా ఈ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ఉంచుతాం” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

“ఏ ప్రాజెక్టులు చేపట్టినా... రాష్ట్రానికి ఆర్థికంగా ఉపయోగపడడంతోపాటు, పర్యావరణహితంగా ఉండాలి. ఈ దిశగానే విశ్వసముద్ర మూడు ప్రాజెక్టులు చేపట్టింది. 24 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్ రోజుకు 200 కిలోలీటర్ల ఇథనాల్ ఉత్పత్తి చేస్తోంది. దీనికోసం 15 వేల టన్నులకుపైగా పాడైన బియ్యం, నూకలు, పంట వ్యర్థాల కొనుగోలు చేస్తోంది. దీనివల్ల రైతులకు మేలు జరుగుతోంది. రైతుల సంక్షేమంతోపాటు ఇథనాల్ తయారు చేస్తూ విశ్వసముద్ర యాజమాన్యం దేశ ప్రగతికి తోడ్పడుతోంది. అలాగే పశు సంపదను కాపాడేందుకు కొత్త ప్రయోగం చేయటం అభినందనీయం. వివిధ ప్రాంతాలనుంచి తెచ్చిన గోవులను సంరక్షిస్తున్నారు. ఒంగోలు జాతి పశువులను సంరంక్షిచడంపై ప్రత్యేకంగా గోశాల ఏర్పాటు చేయడమే కాకుండా.. శాస్త్రీయ పద్ధతుల్లో పునరుత్పత్తికి చింతా శశిధర్ ఫౌండేషన్ పని చేస్తోంది. పవర్ ఆఫ్ బుల్ అనే విధానంలో విద్యుదుత్పత్తి చేపట్టడం వినూత్న ప్రక్రియ. ఈ విధానం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 5కిలోవాట్లను ఇన్ హౌస్ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఇక నంద గోకులం లైఫ్ స్కూల్ ద్వారా ప్రతిభ కలిగిన, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉత్తమ విద్య అందిస్తున్నారు. సమాజానికి తిరిగి ఇవ్వటం అనే విధానంలో భాగమే పీ4. డబ్బులు ఇవ్వటం ఒక్కటే కాదు, చేయూత ఇవ్వడమనేది పీ4 విధానంలో ముఖ్యమైన అంశం” అని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

“విశాఖకు ఇప్పటికే భారీఎత్తున పెట్టుబడులు వచ్చాయి. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం. రూ.88 వేల కోట్లతో ఓ దేశచరిత్రలోనే అతిపెద్ద పెట్టుబడిగా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌కు ఆల్గారిథమ్స్ కూడా రాసేలా మన






పిల్లలు సిద్ధమవుతున్నారు. 2047కి భారత్ నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా తయారవుతుంది. ఏపీ దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఉంటుంది” అని సీఎం చెప్పారు. కార్యక్రమంలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులు హాజరయ్యారు.

# సూపర్ జీఎస్టీతో సేవింగ్స్‌కి కొత్త శకం!



- జీఎస్‌టీ మారింది.. మీ సేవింగ్స్ పెరిగింది!
- 16న ప్రధాని మోడీ విజయోత్సవ సభ
- సేవింగ్స్‌కు సక్సెస్ గ్యారెంటీ
- విజయోత్సవ సభకు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్ హాజరు
- 98,000 పైగా అవగాహన కార్యక్రమాలు
- నూతన జీఎస్‌టీతో ఆటో, రీటైల్, హెల్త్ సెక్టార్‌లకు ఊపిరి
- 16న ప్రారంభం.. 19 వరకు షాపింగ్ ఫెస్టివల్స్‌తో ప్రజల పండుగ

**అమరావతి, అక్టోబర్ 10(ఎల్లో సింగం):**

ఈనెల 16వతేదీన కర్నూలులో ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యే సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ సభను విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ కోరారు. ప్రధాని రాష్ట్ర పర్యటన ఏర్పాట్లపై ఉండవల్లి నివాసంలో నిర్వహించిన మంత్రుల బృందం సమావేశానికి రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ముఖ్యమంత్రి కార్యాలయ సీనియర్ అధికారులు కార్తికేయ మిశ్రా, పీయూష్ కుమార్, అహమ్మద్ బాబు హాజరయ్యారు. ఈనెల 16వతేదీ ఉదయం ప్రధాని మోడీ సున్నిపెంట వద్ద ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ కు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డుమార్గం ద్వారా శ్రీశైలం బయలుదేరి వెళతారు. అనంతరం శ్రీశైల భ్రమరాంబ మల్లిఖార్జున స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహిస్తారు. తర్వాత శ్రీశైలం నుంచి బయలుదేరి కర్నూలు సమీపంలోని నన్నూరు రంగమయూరి గ్రీన్ హిల్స్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్ సభా ప్రాంగణానికి చేరుకుంటారు. అక్కడ నిర్వహించే సభలో ప్రధాని మోడీతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ ప్రసంగిస్తారు. సభానంతరం ప్రధాని మోడీ సాయంత్రం కర్నూలు సమీపాన గల ఓర్వకల్లు ఎయిర్ పోర్టుకు చేరుకుని డిల్లీ బయలుదేరి వెళ్తారు.

రాష్ట్రవ్యాప్తంగా సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై పెద్దఎత్తున నిర్వహించిన ప్రచార, అవగాహన కార్యక్రమాల గురించి మంత్రుల బృందం చర్చించింది. ఈ సందర్భంగా అధికారులు స్పందిస్తూ... ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకూ

98,985 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, వ్యాపార సంస్థలు, ఎంఎస్ఎంఈ, రైతు కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. సూపర్ జిఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలు నిర్వహించామని అధికారులు తెలిపారు. నూతన జిఎస్ టి విధానంవల్ల కలిగే లబ్ధిపై రాష్ట్రవ్యాప్తంగా హాస్పటల్స్ లో 22,500 అవగాహన కార్య క్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... నూతన జిఎస్ టి అమలులోకి వచ్చాక రాష్ట్రంలో ఆటోమొబైల్ సేల్స్ గణనీయంగా పెరిగాయని, ఈ పెరుగుదల 33శాతానికి పైగా ఉందని చెప్పారు. లగ్జరీ కార్లకు సైతం సెస్సును తొలగించడం వల్ల ఆ విభాగంలో కూడా అమ్మకాలు ఆశాజనకంగా నమోదవుతున్నాయని తెలిపారు. దీపావళి పండుగ సందర్భంగా ఈనెల 16నుంచి 19 తేదీ వరకు జిల్లా కేంద్రాల్లో గ్రాండ్ జిఎస్టి షాపింగ్ ఫెస్టివల్స్ ఏర్పాటు చెయ్యాలని అధికారులను మంత్రుల బృందం కోరింది.



## విజన్ + విలువలు + విజయాలు = చంద్రబాబు

- రాష్ట్రాభివృద్ధికి దిశానిర్దేశం చేసిన విజనరీ నాయకుడు సీఎం చంద్రబాబు: మంత్రి అచ్చెన్నాయుడు
- రైతు నుంచి యువత వరకు.. ప్రతి హృదయంలో చంద్రబాబు!
- ఇన్‌ఫ్రా, ఐటీ, ఈ-గవర్నెన్స్... ప్రతిక్షేత్రానికీ చంద్రబాబు స్పర్శ!
- స్మార్ట్ ఆంధ్రప్రదేశ్‌కు శిల్పి..ప్రజల పాలనకు ప్రామాణికుడు!
- అమరావతి కలను ఆవిష్కరించిన అభివృద్ధి దార్శనికుడు!
- చదువు, ఉద్యోగం, రైతుబంధు.. ప్రగతికి చిరునామా చంద్రబాబు!
- విశ్వాసానికి ప్రతీక.. నాయకత్వానికి న్యాయంగా నిలిచిన నేత
- ముఖ్యమంత్రిగా 15 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానానికి గౌరవం

**అమరావతి, అక్టోబర్ 10(ఎల్లో సింగం):**

రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ముఖ్యమంత్రిగా 15 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవా ప్రస్థానం పూర్తయిన సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఆయన ఒక విజనరీ స్టేట్స్‌మన్, ఒక ప్రతిభావంతుడు శిల్పి. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును ముందుగానే ఊహించి, ఆధునిక సాంకేతికతతో, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి విధానాలతో రాష్ట్రానికి దిశానిర్దేశం చేసిన గొప్ప నాయకుడు ఆయన. ఐటి రంగం ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలిపిన దార్శనికుడు, రైతుకు సాంకేతికతను చేరువ చేసిన సంస్కర్త, యువతకు అవకాశాల ద్వారాలు తెరిచిన మార్గదర్శి చంద్రబాబు అని అన్నారు. ఏ రంగంలో చూసినా ఆయన దూరదృష్టి, కష్టపడే తీరు, పారదర్శక పాలనకు నిదర్శనం. స్మార్ట్ ఆంధ్రప్రదేశ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్, ఈ–గవర్నెన్స్, వాటర్ మేనేజ్‌మెంట్, ఫార్మ్ టు మార్కెట్ లింకేజెస్ వంటి అంశాలను అమలుచేసి రాష్ట్రాన్ని ఆధునిక దిశగా నడిపించారు. ఆయన కలల అమరావతి రాజధాని ఆలోచన, గ్రామ సచివాలయాల భావన, రైతుల అభివృద్ధి కోసం తీసుకొచ్చిన పథకాలు, ప్రజా కేంద్రిత ఆలోచనలకు ప్రతీకలు అని మంత్రి అభిప్రాయపడ్డారు. చంద్రబాబు గారు నాయకత్వం వహించే ప్రతి కాలం, ప్రతి నిర్ణయం ప్రజల జీవితాల్లో ఒక సానుకూల మార్పును తీసుకువస్తుంది. ఆయనలో ఉన్న సూక్ష్మ దృష్టి, పట్టుదల, పరిపాలన నైపుణ్యం, ప్రజాసేవా తపన ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టాయి. దేశ స్థాయిలోనూ ఆయన చేసిన కృషి అనన్యసామాన్యం. అభివృద్ధి, నూతన ఆలోచనలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్న ఆయనకు ఈ రోజు మరొక మైలురాయి అని అన్నారు. ఆయన వంటి విజనరీ నాయకుడు మన రాష్ట్రానికి వరం. ఆయన పాలనలోనే ఆంధ్రప్రదేశ్ నిజమైన అర్థంలో సుజన పాలన, స్మార్ట్ రాష్ట్రం దిశగా పయనిస్తుంది అని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు మరెన్నో విజయాలు, సుదీర్ఘ ఆరోగ్యం లభించాలని, రాష్ట్ర ప్రజల సేవలో ఆయన తపన కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## నారా భువనేశ్వరికి డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డ్-2025

**ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ ప్రకటన - ప్రజాసేవ, సామాజిక ప్రభావం చూపడంపై ప్రతిష్టాత్మక అవార్డు ప్రకటించిన ఐఓడీ**

**అమరావతి, అక్టోబరు 10(ఎల్లో సింగం):**



ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరిని అత్యంత ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ ఆమెను విశిష్ట వ్యక్తిగా పేర్కొంటూ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు 2025కు ఎంపిక చేసింది. ప్రజాసేవ, సామాజిక ప్రభావం అంశాల్లో కీలకంగా పని చేసినందుకు గానూ ఈ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును ఆమెకు అందించనున్నారు. లండన్ లోని గ్లోబల్ కన్వెన్షన్ లో నవంబరు 4 తేదీన జరిగే కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ నుంచి భువనేశ్వరి ఈ అవార్డును అందుకోనున్నారు. సామాజిక సాధికారితకు పాటుపడుతున్న వ్యక్తిగా అమెను ఈ ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. గతంలో ఈ అవార్డు దక్కించుకున్న వారిలో భారత మాజీ ఉపరాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ కో చైర్మన్ గోపీచంద్, ఆదిత్య బిర్లా సెంటర్ ఫర్ కమ్యూనిటీ ఇనీషియేటివ్స్ చైర్ పర్సన్ రాజశ్రీ బిర్లా, సన్ ఫార్మా ఎండీ దిలీప్ సంఘ్వి, దుబాయ్ ఎలక్ట్రిసిటీ–వాటర్ అథారిటీ ఎండీ సయీద్ మహ్మద్, హీరో ఎంటర్ ప్రైజెస్, గోయెంకా గ్రూప్ సంస్థల చైర్మన్ సంజీవ్ గోయెంకా వంటి దిగ్గజ వ్యక్తులు ఈ ప్రతిష్టాత్మక అవార్డు ను తీసుకున్నారు. ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరికి అవార్డు రావటంపై ఎన్టీఆర్ ట్రస్ట్ ఉద్యోగులు, అభిమానులు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో శుక్రవారం ఆమెను సన్మానించి, శుభాకాంక్షలు తెలియచేశారు.

# ప్రతి విన్నపానికీ స్పందన.. ప్రజల నమ్మకానికి నిబంధన బైరెడ్డి శబరి!

- ◆ విన్నపాలకు వెంటనే స్పందన
- ◆ సమస్యకు పరిష్కారం... వెంటనే చర్య
- ◆ రైతులకు రక్షణ.. అధికారులపై ఒత్తిడి
- ◆ ఎంపీ కార్యాలయం... ప్రజల భరోసా కేంద్రం
- ◆ బాధితులకు ఆశ.. శబరిగా సహాయం

**నంద్యాల, అక్టోబర్ 10(ఎల్లో సింగం):**



ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని, అన్ని శాఖల అధికారులు కూడా తన ద్వారా వెళ్లే ప్రజల వినతులు పరిష్కారిస్తున్నారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్వీకరించారు. నందికొట్కూరు, పగిడ్యాల, పాములపాడు, పాణ్యం, ఆళ్లగడ్డ, నంద్యాల, గడివేముల, ఓర్వకల్లు, కల్లూరు తదితర మండలాల నుండి బాధితులు తమ సమస్యలు పరిష్కరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రాలు అందజేశారు. కొన్ని వినతి పత్రాలకు సంబందిత మండల స్థాయి అధికారులు ఎంపీ ఫోన్ ద్వారా పరిష్కారం చూపారు. రైల్వే, నేషనల్ హైవే వద్ద ఉన్న రైతుల సమస్యలు పరిష్కరించాలని ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఎంపీ బైరెడ్డి శబరి ఫోన్ చేసి ఆదేశించారు. రైతులను ఇబ్బంది పెట్టవద్దని సమస్య పరిష్కారం త్వరగా చూపాలని కోరారు. నంద్యాల పదవీ విరమణ ఉద్యోగులు తమకు కార్యాలయం నిర్మాణంకు సహకరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రం ఇవ్వగా ఎంపీ నిధులు ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. కొందరి సమస్యలపై ఎంపీ ఆయా పోలీసు స్టేషన్లకు ఫోన్ చేసి పరిష్కారం చూపాలని కోరారు. కొన్ని సమస్యలు దశల వారిగా పరిష్కారం చూపుతామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, రైల్వే జోనల్ యూజర్స్ కన్సల్టేట్ కమిటీ మెంబర్ ఎ. వెంకటరంగయ్య, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, టీడీపీ నాయకులు కోడూరు సంజీవరెడ్డి, పోలూరు నాగేశ్వరరెడ్డి, సీమ కృష్ణ , గోరుకల్లు ఎరుకలయ్య, అయ్యాలూరు ప్రణవనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆపద వేళ..అభయ హస్తం..మంత్రి అచ్చెన్న

## - బాధితుల కళ్లల్లో ఆనందోత్సాహాలు..

- 130 మంది బాధితులకు 2 కోట్లకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్
- ఇక ఆఫీసుల చుట్టూ తిరుగే రోజులు లేవు!
- ఆపదలో అర్ధరాత్రైనా స్పందించే నేత.. అచ్చెన్న
- పేదలకు వైద్యంలో పెద్ద అండగా మంత్రి అచ్చెన్న
- గ్రామానికి పట్టెడన్నం.. నగర స్థాయి చికిత్స
- ప్రతి ఇంట్లో ఆరోగ్య ఆశ నింపిన అడుగులు
- టెక్కలిని మానవతా మార్గంగా మలిచిన అచ్చెన్న
- మారుమూల ప్రాంతంలో మానవీయ వెలుగులు





**శ్రీకాకులం, అక్టోబర్ 10(ఎల్లో సింగం):**

మారుమూల ప్రాంతంలో మానవీయ వెలుగులు ప్రసరిస్తున్నాయి. కష్టం అంటే చాలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కదిలి వస్తున్నారు. ఫలితంగా ఇవాళ ముఖ్యమంత్రి సహాయ నిధి తరపున ఎన్నడూ లేని విధంగా, త్వరితగతిన ఆరోగ్య సంబంధ సమస్యలకు సంబంధించి బాధితులకు గొప్పనైన భరోసా అందుతోంది. తత్ ఫలితంగా 130 మంది లబ్ధిదారులు తమ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు కాళ్లరిగేలా ఆఫీసుల చుట్టూ తిరిగినా ఫలితం ఉండేది కాదని కానీ ఇప్పుడు మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ తీసుకు నిముఖ్యమంత్రి సహాయ నిధి సకాలంలో అందేలా కృషి చేసి, కొన్ని వందల కుటుంబాల్లో వెలుగులు నింపడం ఓ గొప్ప పరిణామం అని బాధితులు చెబుతున్నారు. ఆనందోత్సాహాలతో చెబుతున్నారు.

### ఎప్పటికప్పుడు అప్రమత్తం అవుతూ.. బాధితుల గుండె ఘోష వింటూ..

ముఖ్యంగా టెక్కలి నియోజకవర్గంలో ఇప్పటిదాకా రెండు కోట్ల రూపాయలకు పైగా ఏడాదిన్నర కాల వ్యవధిలోనే అందించడం, ఇందుకు అనుగుణంగా పరిణామాలు సానుకూలం కావడం బాధిత వర్గాలలో అచ్చెన్న నింపిన స్ఫూర్తి ఓ కారణం. అలానే ఏ సమస్య వచ్చినా నేనున్నానని ఇరవై నాలుగు గంటలూ కార్యాలయ వర్గాలను అందుబాటులో ఉంచి బాధిత వర్గాల గోడు వినేందుకు ప్రాధాన్యం ఇస్తున్న మంత్రి అచ్చెన్న చొరవ చిర స్థాయిలో నిలవనుంది. ఏ నాయకుడికీ లేని విధంగా ఆయన ఆఫీసు వర్గాలు ఎప్పటికప్పుడు అప్రమత్తం అవుతూ బాధిత వర్గాలకు చెందిన సమాచారాన్ని విజయవాడకు చేరవేస్తూ, ఆరోగ్య సంబంధ సమస్యల పరిష్కారంలో ముఖ్యంగా కీలక శస్త్ర చికిత్సల సమయంలో చొరవ చూపి పని చేస్తుండడంతో మంత్రి అచ్చెన్నకు ఈ నియోజకవర్గంలో మరింత మంచి పేరు వస్తున్నది. ఇటీవలే ఆయన తీసుకున్న నిర్ణయాల కారణంగా.. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఎక్కడా ఆలస్యం కాకుండా త్వరితగతన లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

### ఇతరుల ప్రమేయానికి తావే లేదు.. అవసరం అయితే అచ్చెన్న మాట్లాడతారు

ఒకప్పుడు గత ప్రభుత్వ పాలనలో మాదిరిగా ఇతరుల ప్రమేయం కూడా లేదు. అవసరం అయితే తానే స్వయంగా సంబంధిత కార్పొరేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చొరవ చూపుతున్నారు. పేదలకు పెన్నిధిగా ఆయన నిలుస్తున్నారు. తమ అధినేత చంద్రబాబు మార్గ దర్శకాలు అందుకుని ఎప్పటికప్పుడు మానవీయ దృక్పథంతో పనిచేయడం తనకు ఎంతో ఆనందం ఇస్తోందని వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు చెబుతున్నారు. ఒకప్పటిలా ఆఫీసుల చుట్టూ తిరిగే అవస్థ అన్నది లేకుండా చేయడం కోసం మంత్రి అచ్చెన్న చేసి కృషి అనతి కాలంలోనే సత్ఫలితాలు వస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి, సుదూర ప్రాంతాల నుంచి సాయం అంటూ వచ్చే వారికి తన ఆఫీసులో పట్టెడన్నం పెట్టి పంపుతుండడం కూడా విశేషం.

### అడుగడుగునా మానవీయ కోణం బాధితులకు అండగా ఉండేందుకేతొలి ప్రాధాన్యం

వివిధ పనులపై కార్యాలయంకు వచ్చే వారికి ,నాణ్యమయిన భోజనం అందిస్తుండడం శుభ పరిణామం. ఇదే విషయమై మంత్రి అచ్చెన్న స్పందిస్తూ.. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న టెక్కలి నియోజకవర్గంలో ఏ ఒక్కరూ వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదన్న ఆశయంతో తన వంతు కృషి చేస్తున్నానని, ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం ఎంతగానో సహకారం అందిస్తున్నాయని తెలిపారు. ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలలో లక్షలు ఖర్చుచేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులు ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది పునరుద్ఘాటించారు.

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండ, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల, అక్టోబర్ 10(ఎల్లో సింగం):**

ఆర్థిక ఇబ్బంది ఉన్నా అనారోగ్యంతో భాధపడి ఆసుపత్రి లో చికిత్స తీసుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

శుక్రవారం నంద్యాల బొమ్మలసత్రంలోని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఆళ్లగడ్డ మండలం బత్తులూరు గ్రామానికి చెందిన గజ్జల నాగశేషులుకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 8.50 లక్షల చెక్కును భాధితుడికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనస్సున్న మారాజు అని, పేద రోగులకు ఆర్థిక ఇబ్బంది లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ విడుదల చేస్తూ అండగా ఉంటున్నారని, భాధితులు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతులుగా ఉండాలని ఆమె కోరారు

## నంద్యాల జిల్లా ఎస్ పిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల, అక్టోబర్ 10(ఎల్లో సింగం):**

16న నంద్యాల జిల్లా శ్రీశైలం పుణ్య క్షేత్రంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనపై నంద్యాల జిల్లా ఎస్ పి సునీల్ షేరాన్ తో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి చర్చించారు.

శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్ పి కార్యాలయంలో నూతన బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్ పి సునీల్ షేరాన్‌ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాదపూర్వకంగా కలిచారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శ్రీశైలం పర్యటన విజయవంతం చేసేందుకు చర్చించారు. నంద్యాల జిల్లాలోని కొన్ని సమస్యలు కూడా జిల్లా ఎస్ పి దృష్టికీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తీసుకెళ్లారు.

## బైరెడ్డి అభిమాని మృతికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నివాళులు

**నంద్యాల, అక్టోబర్ 10(ఎల్లో సింగం):**



నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన బైరెడ్డి రాజశేఖరరెడ్డి వీరభిమాని, తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్త ఎం.మురళీధర్ రెడ్డి శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించడంతో ఊట ఉటిన ఉయ్యాలవాడకు వెళ్లి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మురళీధర్ రెడ్డి మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఇది చాలా బాధాకరమని, కుటుంబ సభ్యులను పరమార్శించి ఎంపీ ప్రగాఢ సంతాపం తెలిపి, సానుభూతిని తెలియజేశారు.

## గోస్పాడు మౌలాలి స్వామి తిరునాలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల, అక్టోబర్ 10(ఎల్లో సింగం):**

నంద్యాల జిల్లా మండల కేంద్రమైన గోస్పాడులో శుక్రవారం ఘనంగా జరిగిన మౌలాలి స్వామి తిరునాలలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు ద్వారం వీరారెడ్డి ఆహ్వానం మేరకు గోస్పాడు మౌలాలి స్వామి తిరునాలలో ఎంపీ శబరి పాల్గొని టీడీపీ, బిజెపి, జనసేన నాయకులను కలుసుకొని మీది మాది, మనందరి మంచి ప్రభుత్వం ఉమ్మడి ప్రభుత్వం అని, అర్హులైన వారికీ సంక్షేమ పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నారని, ఉమ్మడి మంచి ప్రభుత్వంను ప్రజలు దీవించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు

# ఎక్కడా జరగని విధంగా అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్ స్మృతివనం ప్రారంభోత్సవం...

**- మడకశిర మురిసేలా చంద్రబాబు చేతులు మీదుగా జలహారతి**
**- రూ.50లక్షలతో అమరాపురం బస్టాండు ఆవరణ అభివృద్ధి**
**- రూ.17లక్షలతో అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్ స్మృతివనం**
**- కూటమి ప్రభుత్వ అభివృద్ధిపై జగన్ అబద్దాలు**
**- అంబేద్కర్ జోలికి వస్తే జగన్మోహన్ రెడ్డి పతనం ఖాయం**
**- భూమిపూజ కార్యక్రమంలో బీకే పార్థసారధి, ఎం.ఎస్.రాజు వ్యాఖ్య**





అమరాపురం / మడకశిర :ఎల్లో సింగం

మడకశిర నియోజకవర్గం, అమరాపురం మండలం, అమరాపురం గ్రామంలో రూ.17లక్షలతో నిర్మించబోతున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్ స్మృతివనం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఎక్కడా జరగనంత ఘనంగా నిర్వహిస్తామని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. అమరాపురంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్ స్మృతివనం మరియు అమరాపురం బస్టాండు ఆవరణలో ఎంపీ నిధులతో రూ.50లక్షలతో నిర్మించబోయే సీసీరోడ్డుకు హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథితో, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి ఎం.ఎస్.రాజు శంకుస్థాపన కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్నారు. అశేష జనప్రవాహం, దళితసైన్యం మధ్య అంగరంగా వైభవంగా, పండుత వాతావరణాన్ని తలపించేలా భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మడకశిరలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, ఎంపీ బీకే పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలకు అమరాపురం మండలం ప్రజలు, దళిత ప్రజలు గజమాలలతో, పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. భూమిపూజ నిర్వహించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ.... 2024 ఎన్నికల సమయంలో అమరాపురం బస్టాండు అత్యంత అధ్వానంగా ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరాపురం బస్టాండు ఆవరణ మొత్తం బాగుచేస్తామని, అభివృద్ధి చేస్తామని, సీసీరోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం ఎంపీ ల్యాడ్స్ రూ.50లక్షలతో అమరాపురం బస్టాండు ఆవరణ మొత్తం సీసీరోడ్డు నిర్మించడానికి ఎంపీ బీకే పార్థసారథి గారు తమ వంతు సహాయసహకారాలు అందించారు. గత ఐదేళ్లలో బస్టాండు ఆవరణలో నడవలేని దుస్థితి ఉన్నా ఎవరూ పట్టించుకోలేదు. చంద్రబాబుగారు ముఖ్యమంత్రి అయ్యాక పల్లెల్లో ప్రతి పంచాయతీలోనూ రూ.20లక్షలు నుండి రూ.50లక్షలతో సీసీరోడ్లు నిర్మించడం జరిగింది. దాదాపు 200బోర్లు వేసి తాగునీటి సమస్యను పరిష్కరించాం. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటుతో పాటు మండల కేంద్రాల అభివృద్ధిలో భాగంగా అంబేద్కర్ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నాం. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రామ్ ల 25అడుగుల విగ్రహాలతో స్మృతివనాన్ని నిర్మిస్తున్నాం. దానికి శంకుస్థాపన చేశాం. ఆ మహనీయుల విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగాఅమరాపురంలో నిర్వహించ బోతున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి సూపర్ హిట్ చేస్తున్నాం.

**అంబేద్కర్ జోలికి వస్తే జగన్ పతనం ఖాయం :**

తాజాగా చిత్తూరుజిల్లా వెదురుకుప్పంలో అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ నేతలు నిప్పు పెట్టి కూటమి ప్రభుత్వంపైకి నెట్టాలని, రాష్ట్రంలో అలజడులు సృష్టించాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నం చేశాడు. పోలీసులు టెక్నాలజీ ఆధారంగా వైసీపీ నేతల దుర్మార్గాలను వెలికితీశారు. అంబేద్కర్ జోలికి వస్తే నీకు పతనం తప్పదని జగన్మోహన్ రెడ్డిని హెచ్చరిస్తున్నాం. చంద్రబాబుగారు విదేశీవిద్యకు అంబేద్కర్ గారి పేరు పెడితే...ఆ పేరును తీసేసి తన పేరు పెట్టుకున్న దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి. అంబేద్కర్ గారి స్ఫూర్తితో విదేశాల్లో విద్యను అభ్యసించాలని చంద్రబాబుగారు పేరు పెడితే....జగన్మోహన్ రెడ్డి తన పేరు అంబేద్కర్ గారి స్ఫూర్తితో విదేశాల్లో విద్యను అభ్యసించాలని చంద్రబాబుగారు పేరు పెడితే....జగన్మోహన్ రెడ్డి తన పేరు పెట్టుకోవడం దుర్మార్గం. అవినీతిపరుడు జగన్మోహన్ రెడ్డికి, బీఆర్ అంబేద్కర్ గారికి ఏమైనా పోలిక ఉందా? మడకశిర నియోజకవర్గంలో నభూతో నభవిష్యతిః అనేలా అభివృద్ధి చేస్తున్నాం.

**చరిత్రలో మొదటిసారి అమరాపురం చెరువుకు కృష్ణాజలాలు :**

చరిత్రలో మొదటిసారిగా అమరాపురం చెరువుకు కృష్ణాజలాలు తెచ్చాం. డిసెంబర్ లోపు చెరువును నింపి చంద్రబాబుగారి చేతులు మీదుగా జలహారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. హంద్రీనీవా జలాల ద్వారా వచ్చిన నీటితో రైతులు బంగారం పండిస్తారు....పంటలతో మడకశిర నియోజకవర్గం కళకళలాడతాయి. ఈ ప్రాంతంలో వక్కలిగలు ఎక్కువమంది ఉన్నారు. ఈ ప్రాంతానికి వక్క మార్కెట్ యార్డును తెస్తామని మాటఇచ్చాం. త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. మడకశిర నియోజకవర్గానికి డిఫెన్స్ ఫ్యాక్టరీ, సోలార్ ప్రాజెక్టు రాబోతున్నాయి. మడకశిర నియోజకవర్గం నుండి వలసలు అరికట్టబోతున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబుగారి నాయకత్వంలో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం అన్నారు.

**ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ......**

అమరాపురం అంటే నాకు చాలా అభిమానం. రాజకీయాల్లో అమరాపురం ప్రజలతో నాకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాం. జగన్మోహన్ రెడ్డి పెద్ద సైకో....కూటమి పాలనలో మనం ఏమీ చేయలేదని చెబుతున్నాడు. కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం. ఏళ్ల తరబడి మడకశిర నియోజకవర్గం అభివృద్ధికి దూరంగా ఉంది. అందుకే ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే ఎం.ఎస్.రాజు గారిని చంద్రబాబుగారు ఇక్కడికి పంపించారు. నేడు మడకశిరలో జరుగుతున్న అభివృద్ధి పనులను మీరంతా కళ్లారా చూస్తున్నారు. అమరాపురం చెరువుకు నీళ్లు తెస్తామని చెప్పాం...తెచ్చాం....ముఖ్యమంత్రి చంద్రబాబుగారి చేతులు మీదుగా జలహారతి నిర్వహిస్తాం. వర్షం వస్తే చెరువును తలపించేలా ఉండే అమరాపురం బస్టాండును నేడు అభివృద్ధి చేసేందుకు రూ.50లక్షల నిధులు కేటాయించాం. అమరాపురం బస్టాండును రెండు నెలల్లో స్థానికుల సహకారంతో సుందరంగా తీర్చిదిద్దుతాం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, జెడ్పీటీసీ సభ్యులు, మండల కన్వీనర్లు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, ప్రధాన కార్యదర్శులు, అన్ని అనుబంధ కమిటీల నాయకులు, అమరాపురం మండల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో పారదర్శకంగా రేషన్ పంపిణీ...

### ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

కూటమి ప్రభుత్వంలో రేషన్ పంపిణీ పారదర్శకంగా సాగుతోందని పార్వతీ పురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. పార్వతీపురం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రభుత్వం కొత్తగా మం జూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మా ట్లాడుతూ రేషన్ పంపిణీలో అక్రమాల ను అరికట్టే లక్ష్యంతో ప్రభుత్వం కొత్త పాలసీని తీసుకొచ్చిందని, ఈ కార్డులో కుటుంబ సభ్యుల వివరాలు పొందుప రిచి ఉంటాయని తెలిపారు. గత ప్రభు త్వం మాదిరిగా ప్రైవేటు వ్యక్తుల ఫోటో లు కార్డుల్లో ఎక్కడా కనిపించవని స్పష్టం చేసారు. గ్రామీణ ప్రాంత ప్రజలు పనులు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారని వారికి వెసులుబాటు కల్పిస్తూ ప్రభుత్వం ఎక్కడైనా రేషన్ తీసుకునే అవకాశం కల్పించదని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా పాలన సాగిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఫేక్ ప్రచారంలో జగన్ కు నోబెల్ బహుమతి ఇవ్వాలని ఎద్దేవా చేశారు. ఫేక్ అంటే జగన్ .. జగన్ అంటే ఫేక్ అని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీ పరిశీలన పేరుతో గురువారం నర్సీపట్నం సమీపంలోని మాకవరపాలెం వెళ్ళిన జగన్ తన నైజాన్ని ప్రదర్శించారని విమర్శించారు. మెడికల్ కాలేజీ అంటూ నాలుగోడలతో ఉన్న బిల్డింగు చూపించి అందులోనే తరగతులు జరుగుతున్నాయని, ఓసారి 500 కోట్లు ఖర్చు పెట్టి కాలేజ్ పూర్తి చేయలేరా అని మరోసారి జగన్ తన



ద్వంద్వ వైఖరిని ప్రదర్శించారని ఎమ్మె ల్యే బోనెల విమర్శించారు. జగన్ పాల నలోనే కాదు వ్యవహార శైలిలోనూ నిజా యితీ లేదని ఎమ్మెల్యే విజయ్ చంద్ర మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్, డీఎస్ఓ, తహసీల్దార్ తదితర అధికారులు, టీడీపీ సీనియర్ నాయ కులు కొప్పల వెలమ డైరెక్టర్ గొట్టాపు వెంకటనాయుడు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు..

## నాయి బ్రాహ్మణ సేవా సంఘ

### భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం



శృంగవరపుకోట కొత్తవలస ఎల్లో సింగం

శృంగవరపుకోట నియోజకవర్గంలో కొత్తవలస శృంగవరపుకోట మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న నాయి బ్రాహ్మణ సేవా సంఘ భవనాలకు నాయి బ్రాహ్మణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఆరిపాక పెంటారావు విశాఖ జిల్లా నూతన కార్యవర్గ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలో నాయి బ్రాహ్మణ సోదరులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరిగిందని రానున్న రోజుల్లో కూడా తన సేవలు ఇలానే కొనసాగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేంపడాపు నూకరాజు, విశాఖ జిల్లా అధ్యక్షులు దేవగుప్త రమేష్, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆతవ సుబ్బారావు, విశాఖ జిల్లా కోశాధికారి వీరేశ్వరపు త్రినాధరావు, విశాఖ జిల్లా గౌరవ అధ్యక్షులు గన్ రెడ్డి సన్యాసిరావు, మరియు కుదుర్ల వెంకట్రావు,కొత్తవలస మండల అధ్యక్షులు వడ్డాది శంకర్రావు, ఎస్ కోట మండల అధ్యక్షులు కోడూరు శ్రీనివాసరావు, కొత్తవలస మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లువలస శ్రీనివాసరావు మరియు రేగ ప్రసాద్ తెలక రాపు సుందర్రావు, తదితరులు పాల్గొన్నారు

# వైకుంఠ ఏకాదశి రథ సప్తమి వేడుకలు విజయ వంతం చేయాలి

## టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్





తిరుపతి,(ఎల్లో సింగం)
తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు దిగ్విజయం అయిన నేపథ్యంలో అదే స్పూర్తితో తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలను, వైకుంఠ ఏకాదశి, రథసప్తమి వేడుకలను విజయవంతం చేయాలని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల తర్వాత సమీక్ష సమావేశం శుక్రవారం తిరుపతి మహాతి ఆడిటోరియంలో నిర్వహించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో ఎటు చూసినా ఈసారి అనూహ్యంగా సానుకూల వాతావరణం కనిపించిందని టిటిడి ఈవో తెలిపారు. భక్తులకు టిటిడి కల్పించిన సౌకర్యాలపై గ్యాలరీలు, క్యూలైన్లలోని భక్తులు 100 శాతం సంతృప్తిని వ్యక్తం చేయడం గమనార్హమన్నారు. బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానించేందుకు వెళ్లిన సమయంలో సిఎం పలు సూచనలు చేశారని, టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు, పాలక మండలి సభ్యులు, జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీస్ విభాగం, టిటిడిలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయం, శ్రీవారి సేవకుల సేవలు, భక్తులు, మీడియా సమిష్టి సహకారంతో విజయవంతం అయ్యాయన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల ప్రారంభం నుండి చివరి రోజు వరకు పని చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. బ్రహ్మోత్సవాల ప్రారంభం రోజునే దేశ ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన, పీఏసీ ,5 ప్రారంభోత్సం తదితర కార్యక్రమాలు ఉన్నా అందరూ సమిష్టిగా పనిచేశారన్నారు.బ్రహ్మోత్సవాలలో గ్యాలరీలలోను, క్యూలైన్లలోను, గరుడ సేవ రోజు ప్రణాళికా బద్ధంగా ప్రతి ఒక్క భక్తుడికి అన్నప్రసాదాలు అందించేలా, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేందుకు పారిశుద్ధ్య పనులు చేశారని, ఆకట్టుకునేలా విద్యుత్ కాంతులు, పుష్ప అలంకరణలు, రవాణా, ట్రాఫిక్,తదితర సేవలలో అందరూ చిత్తశుద్ధితో పనిచేశారన్నారు. వచ్చే బ్రహ్మోత్సవాలకు సిసి కెమెరాలను అనుసంధానం చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్, రియల్ టైం ఫీడ్ బ్యాక్ తీసుకుని భక్తుల ఇబ్బందులను అంచనా వేసి అందుకు తగ్గ ఏర్పాట్లు చేపట్టేందుకు ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

ఈ సందర్భంగా అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలకు ప్రణాళికాబద్ధంగా సౌకర్యాలు కల్పించేలా మూడు నెలల ముందు నుండే మార్గదర్శిని రూపొందించామన్నారు. అనివార్య కారణాలతో రాలేకపోయినా ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు కాన్ఫరెన్స్ లతో సమీక్షించుకున్నామన్నారు. టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు, అనుభవజ్ఞులైన ఈవో అనిల్ కుమార్ సింఘాల్ సూచనలతో సమిష్టిగా పనిచేశారన్నారు. బ్రహ్మోత్సవాలపై ప్రతి అంశాన్ని నమోదు చేసుకుని రాబోవు రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ సందర్భంగా జేఈవో వి వీరబ్రహ్మం మాట్లాడుతూ,ప్రతి రోజూ అధికారులతో సమీక్షించుకుంటూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అందరూ ఒక టీం వర్క్ గా పని చేశారన్నారు, ముఖ్యంగా మాడ వీధులతో పాటు బయట క్యూలైన్లలోని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నప్రసాదాలు, మంచినీరు, మజ్జిగ, పాలు, బాదం పాలు అందించేందుకు సిబ్బంది చక్కగా పని చేశారన్నారు. ఇదే స్పూర్తితో సమన్వయంతో తిరుచానూరు పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాల విజయవంతానికి కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ భక్తుల రద్దీని నియంత్రించేందుకు క్యూలైన్లు ఏర్పాటు, టిటిడి, విజిలెన్స్, పోలీసులు సమన్వయంతో పనిచేశారన్నారు. ఈ ఏడాది టెక్నాలజీ సేవలను బాగా సద్వినియోగం చేసుకున్నామన్నారు. కమాండ్ కంట్రోల్ నుండి ఎప్పటికప్పుడు సమీక్షించుకుని తిరుమల, తిరుపతిలలో పార్కింగ్ సమస్య లేకుండా, వృద్ధులకు సేవలు, చిన్న పిల్లలకు జియో ట్యాగ్ సిస్టం ఏర్పాటు, సోషల్ మీడియా, సైబర్ వింగ్ చాలా అప్రమత్తంగా పనిచేశారన్నారు. తిరుపతి జేఈవో నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకుని పరిష్కరించేలా అధికారులు, సిబ్బందిని సమన్వయం చేశారన్నారు. టిటిడి సివిఎస్వో కె.వి. మురళీకృష్ణ మాట్లాడుతూ, టిటిడి ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించడం ఆనందం వేసిందన్నారు. ఈ ఏడాది అదనంగా 40 వేల మంది భక్తులు వచ్చినా పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. టిటిడి నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ మరింత జాగురూకతతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిటిడి మరియు పోలీసు ఉన్నతాధికారులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి దొంగ ఓట్లతో గద్దెనెక్కడమా.. సిగ్గు..సిగ్గు

## చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఐ ఇంచార్జ్ ఐరాల లోకేష్ రెడ్డి




చంద్రగిరి,అక్టోబర్ 10(ఎల్లో సింగం)
దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ గద్దెనెక్కడం ఎంతో సిగ్గు సిగ్గు అని చంద్రగిరి నియోజకవర్గం కాంగ్రెస్ ఐ ఇంచార్జ్ ఐరాల లోకేష్ రెడ్డి ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ ఐ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు,రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల పిలుపుమేరకు శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద దొంగ ఓట్లతో గద్దెనెక్కిన కేంద్ర ప్రభుత్వంపై పార్టీ శ్రేణులతో నిరసన వ్యక్తం చేశారు. ఓటు నమోదు,దొంగ ఓట్లను గుర్తించటం, ఓటు యొక్క విలువను తెలిపే కరపత్రాలను పంచిపెట్టారు.ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు.అనంతరం ఐరాల లోకేష్ రెడ్డి మాట్లాడుతూ"ఓట్ చోర్ –గద్దీ చోడ్" ( ఓటు దొంగ ం గద్దె దిగు) అనే నినాదంతో తమ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం తెలుపుతున్నట్లుచెప్పారు.ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాముఖ్యత ఉందని,అలాంటి ఓట్లను దొంగతనంగా నమోదు చేయించటం ఆ ఓట్లతోనే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తూ గెలవటం ఎంతో బాధాకరమన్నారు. ఎన్నికలకు ముందు వైసిపి వారు దొంగ ఓట్లు విచ్చలవిడిగా నమోదు చేసుకున్నారని,కూటమి పార్టీలు ఆందోళనలు చేస్తూ గగ్గోలు పెట్టాయని తీరా గద్దెనెక్కిన తర్వాత ఆ దొంగ ఓట్ల తొలగింపును మరుగున పడేసారని విమర్శించారు.2024 ఎన్నికలకు ముందు చంద్రగిరి నియోజకవర్గంలో 60,000ల ఓట్లకు పైగా అప్పటి వైసిపి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దొంగ ఓట్లను నమోదు చేశారని, వాటిని తొలగించాలంటూ తిరుపతి ఆర్డీవో కార్యాలయం ముందు ప్రస్తుత ఎమ్మెల్యే పులివర్తి నాని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ పెట్రోల్ పోసుకొని కూడా ఉద్యమం చేపట్టారని గుర్తు చేశారు తీరా ఎన్నికల అనంతరం ఎమ్మెల్యేగా విజయం సాధించిన నాని ప్రస్తుతం అధికారంలో ఉండి కూడా గతంలో నమోదయిన దొంగ ఓట్లు తొలగించారా లేదా స్పష్టంగా చెప్పడం లేదన్నారు.తొలగించి వుంటే ఎన్ని ఓట్లు తొలగించారు,ఎన్ని చోట్ల పోలింగ్ కేంద్రాలను మార్చారు, కొత్తగా ఎన్ని చోట్ల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు వంటి వివరాలను ప్రతిపక్ష పార్టీలకు గాని ప్రజలకు గాని చెప్పాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. అధికారులు ఓట్లకు సంబంధించి అధికారిక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని అయితే దొంగ ఓట్లు పై సమాచారం ఇవ్వకుండా దాటవేత ధోరణి పాటిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును తాము స్థానికంగానే ఉన్న పోలింగ్ కేంద్రంలో వేసుకోగలగాలని అప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం వస్తుందన్నారు.ఓటు యొక్క విలువను తెలియపరుస్తూ,దొంగ ఓట్ల ప్రక్రియను ఎప్పటికప్పుడు నిరసిస్తూ ప్రజలలో చైతన్యం కలిగించటానికి నిత్యం కార్యక్రమాలు నిర్వహించ దలిచామని తెలిపారు.ఇప్పటికైనా అధికారపక్షమైన అధికారులైన నిజమైన ఓటర్లతో జాబితాను తయారుచేసి ప్రజాస్వామ్యానికి స్పూర్తిదాయకంగా నిలవాలని లేదంటే ప్రజాక్షేత్రంలో ఓటమి తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ స్వామి, తిరుపతి జిల్లా ఎస్టీ సెల్ ఛైర్మన్ జ్యోతీశ్వర్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, పలువురు ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బలతోటి దేవదత్తం కుమార్తె వివాహ వేడుకలో ఏపీ ప్రభుత్వ విప్ మున్సిపల్ ఛైర్ పర్సన్



నందిగామ : ఎల్లో సింగం రిపోర్టార్
నందిగామ పట్టణం అనాసాగరం గ్రామంలో బలతోటి దేవదత్తం కుమార్తె వివాహ వేడుకకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . మున్సిపల్ ఛైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధువు పూజిత ను అక్షింతలు వేసి ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు

# ప్రభుత్వ విప్ ఆదేశానుసారం పట్టణ లో ఎనిమిదో వార్డు ప్రకటించిన మున్సిపల్ ఛైర్ పర్సన్



నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్
ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య వారి ఆదేశానుసారం పట్టణ పరిధిలోని ఎనిమిదో వార్డు నందు గోవర్ధన రెసిడెన్సి ప్రాంతమును పర్యటించిన నందిగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి . ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫణి శ్రీనివాస్ , చావా సురేష్ , అపార్ట్మెంట్ వాసులు , తదితరులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం ప్రజలహక్కు

**-పరిరక్షణకు శక్తివంతమైన సాధనం**
**-అన్ని శాఖల సమగ్ర సమాచారం ఆన్లైన్లో పొందుపరచాలి**
**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన పెంపొందించుకుని, దాని ద్వారా ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారం పొందడమే కాకుండా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వామ్యులవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు జిల్లా కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజలకు శక్తినిచ్చే చట్టం అని అన్నారు. ఇది ప్రభుత్వ పారదర్శకతను పెంపొందించి, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనాన్ని నెలకొల్పుతోందని తెలిపారు . ప్రజలు కోరిన సమాచారం సకాలంలో అందించడం ద్వారా పరిపాలనా విశ్వసనీయత మరింతగా పెరుగుతోంది అని,ప్రతి శాఖ అధికారులు ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు సేవ చేయాలి అని తెలిపారు.అన్ని శాఖల అధికారులు తమ శాఖల వారీగా నిర్వహిస్తున్న కార్యకలాపాలు, సేవలు, నిర్ణయాలు, సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఆన్లైన్లో జిల్లా అధికారిక వెబ్ సైట్ నందు పొందుపరిచే విధంగా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకునే ముందు, వారు కోరిన సమాచారం ఇప్పటికే అందుబాటులో ఉండేలా వ్యవస్థను బలోపేతం చేయాలి అన్నారు. ఇది పారదర్శక పరిపాలనకు దోహదం చేస్తుంద అని ఆయన పేర్కొన్నారు.ప్రతి కార్యాలయంలో పీఐఓ, ఎపీఐఓ, అప్పీలేట్ అథారిటీ నియమించి, ఆర్టీఐ దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలి. ప్రజల దరఖాస్తులపై సానుకూల దృక్పథంతో స్పందిస్తూ అవసరమైన మార్గదర్శకతతో సహా పూర్తి సమాచారం అందించాలి. సమాచారాన్ని నిరాకరించినప్పుడు దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలి అని సూచించారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలని దానికి అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.




ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు మరియు సిబ్బంది తో సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ ప్రజల విజ్ఞప్తులకు సకాలంలో స్పందించడం, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడం, పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ విధులు నిర్వర్తిస్తామని వారు ప్రతిజ్ఞ చేసి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, డి సి ఓ రుక్మిణి, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, భూగర్భ జల శాఖాధికారి రమేష్ మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండించండి

### కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో మానవహారం

### ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం: అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్ గావాయ్ అడ్వకేట్ రాజేష్ కిషోర్ వేసిన పిల్ ఫై ప్రసంగిస్తూ కాజురాహు లోని ఆలయ విషయం, భారత పురావస్తు శాఖ (ఆర్కియాజికల్ ) సర్వే ఆఫ్ ఇండియా పరిధిలో ఉంటుందని మీరు సుప్రీంకోర్టు గుమ్మం తట్టే బదులు అక్కడికి వెళ్తే బాగుంటుందని సూచించారు. అందుకు ఆగ్రహించిన మతోన్మాది న్యాయవాది రాజేష్ కిషోర్ సనాతన ధర్మం జోలికి వస్తే ఈ దేశం సహించబోదని నినాదాలు చేస్తూ తన బూటు తో సిజేఐ పై దాడి చేయడానికి ప్రయత్నించగా మార్షల్ అడ్డుకోవడం జరిగిందన్నారు భారత దేశ న్యాయ చరిత్రలో చీకటి అధ్యాయమని పేర్కొన్నారు దళిత జాతికి చెందిన జస్టిస్ గవాయిపై దాడి చేసిన సీనియర్ న్యాయవాది మతోన్మాది రాజేష్ కిషోర్ పై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి తక్షణమే బహిష్కరించి నాన్బెయిలబుల్ కేస్




పెట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఇది కేవలం జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడి మాత్రమే కాదని భారత రాజ్యాంగం పై జరిగిన దాడి అని భావించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యూమ్, జిల్లా నాయకులు జర్పుల ఉపేందర్, బరిగెల భూపేష్ ,చంద్రగిరి ప్రసాద్,రసూల్ పాషా, జావీద్,రణధీర్,కొచ్చెర్ల రాకేష్, ఎస్ కే, నాదీమ్, ఇర్ఫాన్, అజయ్, రవి,చింటూ,నవారాక్, టీంకు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రధాన ఆసుపత్రి నర్సింగ్ కళాశాల నందు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి లోని నర్సింగ్ కళాశాల నందు తేదీ: 10.10.2025, శుక్రవారం నాడు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజకుమార్ ఆదేశాల మేరకు 10-10-2025 న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నర్సింగ్ స్టూడెంట్స్ కు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెయిన్ ఆసుపత్రి సైకియాట్రిస్ట్ డాక్టర్ విశ్వమేధి హాజరై నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు మానసిక రుగ్మతలు, వాటి కారణాలు, లక్షణాలు మరియు నివారణా మార్గాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.డాక్టర్ విశ్వమేధి హాజరై నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు మానసిక రుగ్మతలు, వాటి కారణాలు, లక్షణాలు మరియు నివారణా మార్గాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో ఆరోగ్య అధికారిణి డాక్టర్ లలిత, స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ రేణుక, ఫ్యాకల్టీ లలిత లక్ష్మి, రెహానా, నాగహేమ తదితరులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్లపై ఆట ఆడ లేక మధ్యలో ఓడినట్టు ఉంది కాంగ్రెస్ పార్టీ వ్యవహారం

### మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం జిల్లా పోస్ట్ ఆఫీస్ సెంటర్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత,బహుజన సంఘాల ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లపై బీసీలకు జరుగుతున్న అన్యాయం పై నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల. రవీందర్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న కుటిల బుద్ధిని మాల మహానాడు తీవ్రంగా ఖండిస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఆట.ఆడ లేక మధ్యలో.ఓడినట్టు అనే సామెత చందంగా ఎవరు అడగక ముందుకే 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తానని ఆశ పెట్టి అది ఇప్పుడు రాజ్యాంగబద్ధంగా కుదిరే పరిస్థితి లేకపోయేసరికి మేము బీసీలకు రిజర్వేషన్ 42% ఇస్తున్నాము గాని హైకోర్టు మరియు ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని దొంగ నాటకాలు ఆడుతూ, హామీలు ఇచ్చి గద్దనెక్కిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుండా కులాల మధ్య చిచ్చు పెడుతూ ఎస్సీ వర్గీకరణ చేసి మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉన్న మాలలను నట్టేట ముంచింది . మాదిగలైనా కాంగ్రెస్ పార్టీకి సపోర్టుగా ఉంటారు అనుకుంటే,మందకృష్ణ మాదిగ మాదిగల అందరిని బిజెపికి సపోర్ట్ చేయమని డప్పు పట్టుకొని చాటింపు వేస్తున్నాడు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీకి కులం చెడ్డ సుఖం దక్కలేదు.అదేవిధంగా ఇప్పుడు ఎస్టీలలోనికి. వెళ్లి లంబాడి.సామాజిక వర్గాన్ని తీసివేయాలని అటు లంబాడ,కోయాల మధ్య చిచ్చు పెట్టినారు. ఎస్టీ సామాజిక వర్గం మొత్తం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగానే ఉంది. ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇప్పుడు ఉన్నఫలంగా స్థానిక సంస్థల ఎన్నికలకు పోతే కాంగ్రెస్ పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోతుందని భయంతో, బిసి లకు 42 శాతం రిజర్వేషన్ అనే నాటకాన్ని ముందుకు తీసుకువచ్చి. ఎలక్షన్లు వాయిదా వేయించుకోవాలని కుట్రలో భాగంగా బీసీలను పాములుగా.వాడుకుంటున్నారు. ఇటీవల కాలంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి వచ్చినప్పుడు సభను ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.మాట్లాడుతూ నేను స్కూలు బిజెపిలో చదివా, కాలేజీ టిడిపిలో చదివా.మరి ఉద్యోగం కాంగ్రెస్ పార్టీలో చేస్తున్నానంటు చెప్పుకుంటూ. వచ్చాడు. మరి బిజెపి మత తత్వ పార్టీ అని అందరూ ముద్ర వేసినారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కులాల మధ్య చిచ్చుపెట్టి. కులతత్వ పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ముద్ర వేయాలని ఆలోచనలో ఉన్నాడా, కాంగ్రెస్ పార్టీ కులతత్వ పార్టీన. ఆ,ప్రజా



పాలన పార్టీనా తేల్చుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.కి ఇంకా బిజెపి స్కూల్ స్టేటస్ పోలేదు. ఇకనైనా తేరుకొని కాంగ్రెస్ పార్టీలో ఉద్యోగం చేస్తున్నానని గ్రహించి కాంగ్రెస్ పార్టీ పలుకుబడి.తో పనిచేయాలని లేదంటే రానున్న కాలంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో దళిత, గిరిజన,బహుజన వాదులు అందరూ కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిస్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లెల. రామనాథం, తాండ్ర వెంకటేశ్వర్లు, అంకినీటి.ప్రసాద్, ఎం. బిక్షపతి, జి. నాగయ్య, రామాచారి,లక్ష్మణ్, సర్వేష్, తమ్మిశెట్టి. నాగేంద్రబాబు, పిఎన్ మూర్తి, ద్విపాద సత్యనారాయణ తదితర దళిత,గిరిజన బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అందరికీ వైద్యం అందుబాటులో కార్పొరేట్ వైద్య సేవలు

## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**-నేడే చిత్తూరు పార్లమెంటు సభ్యుల వారి ఆధ్వర్యంలో చిత్తూరులో మెగా ఉచిత వైద్య శిబిరం**

**-చిత్తూరు పి.వి.కే.యన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ దగ్గుమళ్ళ**

చిత్తూరు అక్టోబర్ 10(ఎల్లో సింగం)

అందరికీ వైద్యం. అందుబాటులో కార్పొరేట్ వైద్య సేవలు అనే నినాదంతో.. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.చిత్తూరు వేదికగా మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించ తలపెట్టారు.ఉన్నత ఆశయంతో.గ్రామీణ ప్రాంతాలకు సైతం కార్పొరేట్ వైద్య సేవలను అందించి, ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి చేయూతనివ్వాలనే దృఢ సంకల్పంతో.జిల్లా కేంద్రమైన చిత్తూరులోని పి.వి.కే.ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆధ్వర్యంలో శనివారం (11-10-25) మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఇచ్చిన పిలుపుమేరకు . కురుస్తున్న వర్షాల. నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా.ఆరోగ్య పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు .., సీజనల్ వ్యాధులు ప్రబలకుండా.ఆరోగ్య పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు .., చిత్తూరు పార్లమెంటు పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం ,ఆరోగ్యశాఖ అధికారులు ప్రముఖ పాత్ర పోషించనున్నారు.ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో పేరొందిన ప్రముఖ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించే.నైపుణ్యం ఉన్న వైద్యులు ఇందులో పాల్గొంటారు. రక్త పరీక్షలు, కంటి పరీక్షలు, ఈసీజీ, యు. ఎస్. జి. పరీక్షలను ఉచితంగా నిర్వహించ నున్నారు. ఎముకలు, మోకాలు,, గుండె, నరాలు, చెవి, ముక్కు, గొంతు, గర్భవతులు ( ప్రసూతి), చిన్నపిల్లలు, కంటికి సంబంధించి.సుమారు 37 వ్యాధులకు ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి వైద్య సేవలను అందించడంతో పాటు, ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నారు. అలాగే 45 సంవత్సరాలు పైబడిన వారికి రీడింగ్ గ్లాసులను, వయోవృద్ధులకు వైద్యులు సూచించిన మేరకు కంటి అద్దాలను ఉచితంగా అందివ్వనున్నారు.ఈ నేపద్యంలో శు



క్రవారం సాయంత్రం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. చిత్తూరులోని పీ.వీ.కే.ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేరుకొని, మెగా ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకుదిశానిర్దేశం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం చేపట్టిన ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో చిత్తూరు పార్లమెంటు పరిధిలోని ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపునిచ్చారు

---

# అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## నేడు ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

### ధర్నా వద్దకు వచ్చిన ఆర్డీవో ఆరు నెలల సమయంలోపు ఇంటి స్థలాలు కేటాయిస్తామని హామీ

తిరుపతి రూరల్ (ఎల్లో సింగం)

చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి అర్బన్ మండలం పరిధిలో ఉన్న ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీలోని ప్రజలకు గతంలో 2740 మందికి రాష్ట్ర ప్రభుత్వం అర్హులుగా గుర్తించి. ఈ రాష్ట్రంలో ఈ 2740 మందికి ఎక్కడ ఇంటి స్థలాలు లేవని ప్రభుత్వమే సర్వే చేసి పట్టాలు మంజూరు చేయడం జరిగింది. పట్టాలు ఇచ్చిన తర్వాత ఒక్కరికి కూడా స్థలాలు చూపలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేదలందరికీ గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇళ్లస్థలం. పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల ఇళ్ల స్థలం కేటాయిస్తామని చెప్పి ప్రకటించారు. ప్రకటించి 18 నెలలు పూర్తయిపోతున్న ఇప్పటికీ ఇళ్ల స్థలాలు కేటాయించిన పరిస్థితి లేదని స్థానికంగా ఉన్నటువంటి ప్రజలందరికీ స్థానికంగానే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నేడు తిరుపతి ఆర్డిఓ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి ఇరువురు మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నయి. పాలకులు మారుతున్నారు. ప్రజల యొక్క స్థితిగతులు మాత్రం ఏమాత్రం మారడం లేదని అన్నారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీలు ఏర్పాటు చేసి పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని గత ఐదు సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదలను ఊరించి ఊరించి స్థలాల ఇవ్వకుండా ఇల్లు కట్టించకుండా పేదలను మోసం చేశారని ప్రశ్నించారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నైనా పేదల గురించి పట్టించుకుని పేదలకు న్యాయం చేస్తారని అనుకుంటే అధికార పార్టీ జెండాలు మోసిన వాళ్లకు, తెలుగుదేశం పార్టీకి పనిచేసిన వాళ్లకు తప్ప ఇంకెవరి గురించి పట్టించుకునే పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం లేదని ఎద్దేవ చేశారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 2024 లో ఎన్నికలకు మునుపు స్థానికంగా ఉన్న పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని తిరుమల నగర్ పంచాయతీ పరిధిలోని తుడా క్వార్టర్స్ వద్ద ఉన్న సర్వేనెంబర్ 195/2, సర్వేనెంబర్ 195/4 లో 41 ఎకరా ప్రభుత్వ భూమిలో స్థానికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో చేసిన పోరాటం సందర్భంగా అప్పటి ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి చెందిన పులివర్తి నాని మన ప్రభుత్వం అధికారులకు వస్తుంది. రాగానే ఈ స్థలంలోనే స్థానికులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని నమ్మబలికారు.ఎన్నికల తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నానిఎమ్మెల్యేగా గెలిచిన తరువాత 100 రోజుల విజయోత్సవ సభను మంగళం హైస్కూల్లో ఏర్పాటు చేసిన సందర్భంగా సిపిఎం బృందం వెళ్లి కలిస్తే తుడా క్వార్టర్స్ వద్ద ఉన్న




భూమిలోనే స్థానిక ప్రజలకు ఎన్టీఆర్ గృహాలు కట్టి ప్రజలందరికీ ఇస్తామని దాదాపు 1000 మంది సమక్షంలో హామీ ఇచ్చారు. ఆయన హామీ ఇచ్చి 15 నెలలు పూర్తవుతున్న స్థానికంగా ఉన్న పేదలకు ఏ ఒక్కరికి సెంటు జాగా కూడా ఇవ్వలేదని వాళ్ల పార్టీకి పనిచేసినటువంటి కార్యకర్తలకు ఆక్రమించుకోవడానికి స్థలాలు ఇచ్చారు తప్ప, స్థానికంగా నిజమైన అర్హుడికి పేదవాడికి ఒక్క ఫ్లాట్ కూడా కేటాయించలేదన్నారు. మంగళం ప్రాంతంలో అనేక ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని. కబ్జాదారులు ఇష్టానుసారంగా ప్రభుత్వ భూములు కబ్జా చేస్తుంటే రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప పట్టించుకునే పరిస్థితిలో లేరని మండిపడ్డారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు ఈ పోరాటం ఆగదని సిపిఎం పార్టీ పేదలకు అండగా ఉంటుందని తెలియజేశారు. ధర్నా కార్యక్రమం వద్దకు ఆర్డిఓ గారు విచ్చేసి ఐదవ తుడా క్వార్టర్స్ దగ్గర ఇచ్చిన హామీ మేరకు అర్జీలు ఇచ్చిన వారందరివి పరిశీలన చేసి ఆరు నెలల లోపు వీలైనంత తొందరలో ఇంటి స్థలాలు ఇవ్వడానికి కృషి చేస్తానని పేదలందరి సమక్షంలో హామీ ఇవ్వడం జరిగింది. ఆర్డీవో గారిచ్చిన హామీతో ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్, నేతలు ఎన్ మాధవ్, పి బుజ్జి, ఎం నరేంద్ర, ఎం జయంతి, మునిరత్నం, మోదిన్, చల్లా చిన్న వెంకటయ్య, బాదుల్లా, లోకయ్య, హమీద్, వెంకటేష్, గంగాధరం తదితరులు పాల్గొన్నారు

కే.వేణుగోపాల్ సిపిఎం నగర కార్యదర్శి

---

## తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులకు ఏపీ ప్రభుత్వ విప్

చందర్లపాడు ఎల్లో సింగం

మండలం లోతోటరావులపాడు గ్రామం నందు మాజీ సర్పంచ్ కోట మరియమ్మ మృతికి చింతిస్తూ ఆమె పార్థివదేహాన్ని కూటమి నేతలతో కలిసి సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



## నల్ల నాగుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్, పరామర్శ

కంచికచర్ల ఎల్లో సింగం రిపోర్టార్

కంచికచర్ల పట్టణం నందు తెదేపా నేత నల్లనాగుల రమేష్ మాతృమూర్తి లక్ష్మీ తులసమ్మ పెద్దకర్మ కార్యక్రమమునకు కూటమి నేతలతో కలిసి హాజరైన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి



సానుభూతిని తెలియజేశారు.

# జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు గొప్ప వరం

## ఎమ్మెల్యే విజయ్ చంద్ర

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-






ఽంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ సంస్కరణలు సామాన్య, పేదప్రజలకు గొప్ప వరమని పార్వతీ పురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. పార్వతీపురం ఆర్యవైశ్య కళ్యాణమండపంలోనిర్వహించిన జీఎ స్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి నిర్వాహకు లను అడిగి వివరాలు తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ గతంలో వ్యాట్, సేల్స్, సెంట్రల్ సహా అనేక రకా ల పన్నులు ఉండేవని, వాటిని రెండు విభాగాలుగా విభజించి పన్నుల భారా న్ని ప్రధాని నరేంద్రమోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ తగ్గించారని వెల్లడించారు. ఈ బృహత్తర కార్యక్రమం తెలుగుదేశం పార్టీ భాగస్వామ్యం గల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందని తెలిపారు. గతంలో ఉన్న 28 శాతం,18 శాతం పన్నులను 5 శాతానికి తగ్గించారని, కొన్ని వస్తువుల పై పన్నులను పూర్తిగా తొలగించారని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా పేదలకు ఎంతో మే లు చేకూరిందని చెప్పారు. ఈ అవకాశా న్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల ని ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూచించా రు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, జీఎస్టీ అధికారులు, వ్యాపారస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యక ర్తలు పాల్గొన్నారు...

## చైర్మన్, కమిషనర్ లను అభినందించిన ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-



స్వచ్ఛ పురపాలిక అవార్డు పొందిన సందర్భంగా బొబ్బిలి పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, పురపాలక కమిషనర్ ఎల్ రామలక్ష్మి ని ఎమ్మెల్యే బేబినాయన అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఈనెల 6న జరిగిన కార్యక్రమంలో బొబ్బిలి పట్టణం స్వచ్ఛ పురపాలిక గా అవార్డును అందుకుంది. స్వచ్ఛత కార్యక్రమాల్లో అద్భుత కనబరిచిన పురపాలికలకు, పంచాయతీలకు ఈ అవార్డులు ప్రధానం చేయగా, బొబ్బిలి పురపాలికకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు మరియు కమిషనర్ ఎల్ రామలక్ష్మి లు బొబ్బిలి కోటలో ఉన్న దర్బార్ మహాల్ లో ఎమ్మెల్యే బేబినాయన ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన అభినందనలు అందుకున్నారు. బొబ్బిలి పురపాలికానికి రాష్ట్ర స్థాయిలో ప్రథమ అవార్డు తీసుకువచ్చిన పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, కమిషనర్ ఎల్ రామలక్ష్మి లను ఎమ్మెల్యే బేబినాయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పురపాలక ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు...

## రోడ్డు పనులకు శంకుస్థాపన



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పట్టణంలోనే 14వ వార్డు పరిధిలోని సింగారపువీధిలో సీసీ రోడ్డు పనులకు పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు గురువారం భూమి పూజ చేశారు. ఆ వీధిలో ఆర్చి వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు పనులు చేపట్టనున్నారు. ఈ పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు అధికారులు, కాంట్రాక్టరుకు సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక శాఖ డీఈఈ పి.కిరణ్ కుమార్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, కౌన్సిలర్ లక్ష్మీ, తెలుగుదేశం పార్టీ నాయకులు ఏగిరెడ్డి శ్రీధర్, బంటు సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్పేస్ టెక్నాలజీ విజేతలకు బహుమతులు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-




బొబ్బిలి పట్టణంలో ఉన్న రాజా ఆర్ యస్ ఆర్ కె రంగారావు కళాశాలలో జరుగుతున్న అంతరిక్ష వారోత్సవాలలో రెండవ రోజు గురువారం స్పేస్ టెక్నాల జీ పై నిర్వహించిన సైన్ ఫెయిర్ లో ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానంలో నిలచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విజేతలను కళాశాల జాయింట్ సెక్రటరీ రావు బదరీ, ప్రిన్సిపాల్ సి. హెచ్. వీరేం ద్ర కుమార్,ప్రపంచ అంతరిక్ష వారోత్సవ నిర్వాహక కమిటీ చైర్మన్ టి. హరికృష్ణ, కార్యదర్శి ఈ. ప్రదీప్ నాయుడు లు అభినందించారు. ఈమేరకు ప్రభుత్వ పాఠశాలల విభాగం ప్రథమ స్థానంలో హెూలోగ్రామ్ ప్రొజెక్టర్ - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నరసింహుని పేట డి.షణ్ముఖ సాయి,వి. దుర్గా గణపతి,ఎ. హర్ష వర్ధన్,ద్వితీయ స్థానంలో శాటిలైట్ మోడల్ - వంతరాం జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలకు చెందిన బి. అమూల్య,

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం: శుక్రవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా శుక్రవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్ మరియు ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ నియామకం కోసం టీపీసీసీ అబ్జర్వర్ల నియామకం

### ఖైరతాబాద్ అబ్జర్వర్ గా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



కొత్తగూడెం : తెలంగాణ పీసీసీ అబ్జర్వర్ల నియమకాన్ని ప్రకటిచించారు. ఈ మేరకు తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గురువారం వెల్లడించారు. 33 జిల్లాలతో పాటుగా మున్సిపల్ కార్పొరేషన్ లకు 22 మంది ఏఐసీసీ అబ్జర్వర్లతో పాటుగా 84 మంది పీసీసీ అబ్జర్వర్లను ప్రకటించింది. ఇందులో ఎంపీ లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటుగా సీనియర్లను నియమించింది. ఈ పరిశీలకు నియమకంలో మహిళ నేతలకు సైతం అవకాశం కల్పించారు. ఖైరతాబాద్ జిల్లా ఏఐసీసీ అబ్జర్వర్ గా శక్తిసిన్హా గోహిల్,

ఇందులో ఎంపీ లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటుగా సీనియర్లను నియమించింది. ఈ పరిశీలకు నియమకంలో మహిళ నేతలకు సైతం అవకాశం కల్పించారు. ఖైరతాబాద్ జిల్లా ఏఐసీసీ అబ్జర్వర్ గా శక్తిసిన్హా గోహిలటీపీసీసీ అబ్జర్వర్లుగా ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగమేశ్వరావ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు లను ప్రకటించారు. ఏఐసీసీ ఆదేశాలను అనుసరించి అబ్జర్వర్లు డీసీసీ ఆశావాహుల రెజ్యూమ్ పరిశీలించి పూర్తిస్థాయిలో వివరాలు సేకరించి, అధిష్టానానికి అందజేయనున్నారు.

# హనుమంతుపాలెంలో ఆయుష్ హాస్పిటల్ నిర్మాణానికి స్థల పరిశీలన





**నందిగామ: ఎల్లో సింగం రిపోర్టార్**

నందిగామపట్టణంలోనిహనుమంతుపాలెం గ్రామంలో శుక్రవారం నాడు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆయుష్ హాస్పిటల్ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. టిడ్కో ఇళ్ల స్థలాల ప్రాంతాన్ని సంబంధిత అధికారులతో కలిసి సందర్శించిన ఆమె, భవిష్యత్ ఆరోగ్య సేవల అభివృద్ధికి ఇది కీలకమైన అడుగుగా పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జి ప్లస్ త్రీ మోడల్ ఇళ్ల నిర్మాణం చేపట్టినప్పటికీ, గత వైసీపీ పాలనలో ఈ ప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యం పాలై నిర్మానుష్యంగా మారిందని విమర్శించారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, ఈ ప్రాంతానికి పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడమే లక్ష్యంగా ఆయుష్ తీసుకురావడమే లక్ష్యంగా ఆయుష్ హాస్పిటల్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించేందుకు ఈ పరిశీలన చేపట్టినట్లు ఆమె తెలిపారు. అధికారులతో కలిసి స్థల పరిస్థితులను సమీక్షించిన ఎమ్మెల్యే , త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి,స్థానిక ప్రజాప్రతినిధులు,ఆర్డిఓ,మున్సిపల్ కమిషనర్,అధికారులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల పేరుతో ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న

## విద్యా సంస్థల పై కఠిన చర్యలు తీసుకోవాలి

**-పూర్తిస్థాయిలో ల్యాబ్ సౌకర్యం లేని విద్యాసంస్థల్లో ఆచరణాత్మక పరీక్షల (ప్రాక్టికల్) సెంటర్లను రద్దు చేయాలి.**

**-ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారికి ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి**




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

ఇంటర్మీడియట్ విద్యాసంస్థల్లో పరీక్షల పేరుతో విద్యార్థుల దగ్గర నుంచి అధిక ఫీజు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసు కోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవికుమార్ ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారికి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పరీక్షల పేరుతో విద్యార్థుల దగ్గర నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకోవాలని కోరారు.కాలేజీ ఫీజు కడితే కానీ పరీక్షల ఫీజులు కట్టించుకోమని విద్యార్థులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకో వాలని తెలిపారు. ప్రభుత్వం చెప్పిన కాలేజీ రుసుము,మరియు పరీక్ష రుసుము ఆ విద్యాసంస్థల నోటీసు బోర్డులో పొందుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం రుసు ము ఎంత నిర్ణయిస్తుందో విద్యార్థులకు తెలియకపోవడం వలనే ఇలాంటి అక్ర మాలు జరుగుతున్నాయన్నారు. పూర్తి స్థాయిలో ల్యాబ్ సౌకర్యాలు లేని విద్యా సంస్థల్లో ఆచరణాత్మక పరీక్షల (ప్రాక్టిక ల్) సెంటర్లను రద్దు చేయాలని కోరారు. ప్రాక్టికల్ పేరుతో విద్యార్థుల దగ్గర నుం చి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే ఆ ప్రాక్టికల్ పేరుతో విద్యార్థుల దగ్గర నుం చి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే ఆ విద్యాసంస్థ గుర్తింపును రద్దు చేయా లని డిమాండ్ చేశారు.రికార్డ్స్ పేరుతో కూడా అధిక డబ్బులు వసూలు చేస్తు న్నారని తెలియజేశారు. అలాగే కొన్ని విద్యాసంస్థల్లో విద్యార్థులు తరగతి గదులకు పూర్తిస్థాయిలో రావడం లేద ని,దీని పట్ల యాజమాన్యాల నిర్లక్ష్యం వహిస్తే, విద్యార్థుల జీవితాలకు నష్టం జరుగుతుందని తెలిపారు. అలాగే గుమ్మలక్ష్మీపురం, సీతానగరం, బలిజిపే ట,మక్కువ మరియు ఇంకా కొన్ని మం డల కేంద్రాల్లో పరీక్షలు సులభంగా జరు గుతాయని వినిపిస్తున్న వాదనలపై,ఈ ఏడాది ప్రత్యేక నిఘా పెట్టి పరీక్షలు నిర్వ హించాలని ఆయన కోరారు.పరీక్షల సమయంలో విద్యార్థులకు అసౌకర్య ము లేకుండా పూర్తిస్థాయి వసతులు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ నాయకులు చరణ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు...

# దుర్గా మల్లేశ్వర దేవస్థానం పాలక మండలి సభ్యురాలిగా మన్నే కళావతి నియామకం

### శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేత మాజీ మంత్రి దేవినేని ఉమా



**విజయవాడ రూరల్ ఎల్లో సింగం**

విజయవాడరూరల్ (గొల్లపూడి): శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యురాలిగా (డైరెక్టర్‌గా) నియమితులైన మన్నే కళావతి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, కి మాజీ మంత్రిదేవినేనిఉమా మహేశ్వరరావుశుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాడు విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి కార్యాలయంలో మాజీ మంత్రి దేవినేని ఉమా , మన్నే కళావతి ని అభినందించారు. కళావతి ని దుశ్శాలువులతో సత్కరించి, దేవస్థానం సేవలలో ఆమె మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్, ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# ఏనుగులు బాధల నుండి రైతులను ఆదుకోండి

## ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

నియోజకవర్గంలోని లక్ష్మీనారాయణపు రం, చొక్కాపువానివలస గ్రామాలలో పంట పొలాలను ఏనుగులు నాశనం చేస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్ని విధాల ఆదు కోవాలని అటవీ శాఖ అధికారులను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కోరారు. శుక్రవారం ఆయా గ్రామాల్లో పర్యటించి న ఎమ్మెల్యే బోనెల ఏనుగులు సంచా రంతో పంట నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించారు.గురువారం గ్రామస్థులు ఏనుగుల నుంచి పంటలకు రక్షణ కల్పించాలని, నష్టపోయిన పంటకు పరి హారం ఇప్పించాలని కోరుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రైతులు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కు విన తిపత్రాన్ని అందజేశారు. దీంతో ఆయా ప్రాంతాలను సందర్శించి రైతులతో మా ట్లాడి పంట నష్టం వివరాలను సేకరిం చారు.అనంతరం అటవీ శాఖ అధికా రులతో ఎమ్మెల్యే మాట్లాడి రైతులకు త్వరగా పంట నష్ట పరిహారం అందించే చర్యలు చేపట్టాలని సూచించారు. ఏనుగుల సమస్యనుంచి శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ ఏనుగుల సంచారంతో పంటలను కోల్పోతున్న లక్ష్మీనారాయణపురం, చొక్కాపువానివలస గ్రామాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఏనుగుల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నట్లు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర వెల్ల డించారు..

# నందిగామ పట్టణంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ఎగ్జిబిషన్

## ఎలక్ట్రానిక్ వస్తువుల ఎగ్జిబిషన్ ను సందర్శించిన ప్రభుత్వ విప్





**నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్**

పట్టణం లో గాంధీ సెంటర్ నందు శుక్రవారం నాడు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రానిక్ వస్తువుల ఎగ్జిబిషన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ; "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పథకం ద్వారా సామాన్యులు కూడా ఎలక్ట్రానిక్ వస్తువులను అతి తక్కువ ధరల్లో సులభంగా పొందే అవకాశం లభిస్తోంది. ఈ కార్యక్రమం ప్రజల ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా స్థానిక వ్యాపారులకు కూడా ఉత్తేజాన్ని ఇస్తోంది" అని తెలిపారు.అలాగే ఈ కార్యక్రమం వల్ల మధ్యతరగతి తక్కువ ఆదాయ వర్గాలకు గృహ అవసరమైన వస్తువులు సులభంగా అందుబాటులోకి వస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, ఈ తరహా పథకాలు ఆ దిశగా తీసుకుంటున్న సదుపాయాలు అని తంగిరాల సౌమ్య అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,కూటమి నేతలు,సిటీఓ, ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, వ్యాపార ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనులకు వేగం పెంచాలి

## దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో మంత్రి"తుమ్మల" సమీక్ష



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

దక్షిణ అయోధ్య భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆలయానికి నూతన శోభ సంతరించుకొనుందని ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పనులు శరవేగంగా చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో పాటు ఆలయ అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఆయన మాటల్లో ఇలా....

**మాడ వీధుల విస్తరణకు దిశానిర్దేశం...**

'ఆలయ విస్తరణ కోసం భూసేకరణ పూర్తయింది. ఇప్పుడు ఆలయం చుట్టూ ఉన్న మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార గోడల నిర్మాణాలు తక్షణమే ప్రారంభించాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఆగమశాస్త్ర ప్రమాణాలకు అనుగుణంగా ఆర్కిటెక్ట్ రూపొందించిన డిజైన్లను ఫైనల్ చేసి ఆలయ రూపకల్పనను వేగవంతం చేయాలని సూచించారు.

**ఆగమశాస్త్రానికి అనుగుణంగా రూపకల్పన....**

ఆలయ నిర్మాణంలో ప్రతి అంశం ఆగమశాస్త్రం ప్రకారం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. "భద్రాద్రి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం. దీనిలో ఏ దశలోనూ నిర్లక్ష్యం ఉండరాదు" అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

**భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం....**

భక్తులకు వసతి, రవాణా, పార్కింగ్, నీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పూర్తయిన తర్వాత దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించేలా ఉండాలని అన్నారు.

**అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ....**

ఆలయ అభివృద్ధి పనులు సమయ పాలన ప్రకారం సాగుతున్నాయో లేదో నిరంతరంగా పర్యవేక్షించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రతి దశ పనుల పురోగతిపై అధికారులు సమయానుకూల నివేదికలు సమర్పించాలని సూచించారు. భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పనులు పూర్తయిన వెంటనే అక్కడ విశాలమైన యజ్ఞశాల, రామకోట మాడ వీధులు, ఆధునిక కట్టడాలతో కొత్త చరిత్ర సృష్టించనున్నట్లు ఆయన తెలిపారు.

**రాష్ట్రంలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం లక్ష్యం...**

రాష్ట్రంలోని ప్రాముఖ్యమైన దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడేలా దేవాదాయ శాఖ పనులు పారదర్శకంగా కొనసాగుతున్నాయని, భద్రాద్రి రామాలయం అభివృద్ధి ద్వారా తెలంగాణలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి నాంది పలుకుతుందని అన్నారు. ప్రభుత్వం భక్తుల నమ్మకాన్ని కాపాడే విధంగా దేవాదాయ శాఖను పారదర్శకంగా నడిపిస్తోంది. ఆలయాల భక్తుల నమ్మకాన్ని కాపాడే విధంగా దేవాదాయ శాఖను పారదర్శకంగా నడిపిస్తోంది. ఆలయాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుతూ అభివృద్ధిని సమతుల్యంగా కొనసాగిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు.

**ఖమ్మంలో టిటిడి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం**

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కోసం మూడు అనువైన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ టిటిడి అధికారులకు ప్రతిపాదించినట్లు తెలిపారు. "సోమవారం టిటిడి అధికారులు ఖమ్మం నగరానికి వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి ఆలయ స్థలాన్ని ఖరారు చేస్తారని మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ కొత్త ఆలయం నిర్మాణం పూర్తయితే ఖమ్మం జిల్లాలో భక్తి, పర్యాటక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. తిరుమల తత్వం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తులకు మరింత దగ్గరగా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని తుమ్మల అన్నారు.

# మానసిక ప్రశాంతతో సంపూర్ణ ఆరోగ్యం

## కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : అనవసర ఆలోచనలకు దూరంగా ఉంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని తద్వారా పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ హైస్కూల్, చుంచుపల్లిలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంతే ముఖ్యమని అన్నారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలి, ఒత్తిడి, మరియు ఆందోళనల కారణంగా చాలా మంది మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. పనివత్తిడి, నిద్రలేమి, ఆరోగ్య అలవాట్లు మార్పులు, విచారణ, మానసిక స్థితి మార్పులతో మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని సుజాత నగర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి .రమేష్ అన్నారు. చిన్నచిన్న సమస్యలకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. మానసిక ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ పురుషోత్తం రావు, పి.నిరంజన్ రావు, సాహితీ పాల్గొన్నారు.

# 42శాతం రిజర్వేషన్ లను అడ్డుకున్న పాపం బీజేపీ, బిఆర్ఎస్ లదే

**-బీసీలకు ఇచ్చిన హామీకి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది**

**-టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ జేబిశౌరి**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్ .స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9తో పాటు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే విధించించడం దురదృష్టకరమని టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ జేబి శౌరి అన్నారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి%ఽ% ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జి వీరాపురం రామలక్ష్మణ్ రావు,ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్ ల ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో జేబి శౌరి మాట్లాడుతు సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కులగణన చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల రూపొందించినట్టు గుర్తుచేశారు. బీఆర్ఎస్ – బీజేపీ ఒక్కటై బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీలకు న్యాయం జరగాలని అభిప్రాయపడ్డారు. బిఆర్ఎస్,బీజేపీ పార్టీలు ఒక్కటై బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నాయని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ కొలిక్కి వచ్చిందనుకున్న సమయంలో కోర్టు తీర్పు ఊహించలేదని చెప్పారు. బీసీల నోటి కాడ కూడు లాగేయడం శోచనీయమని పేర్కొన్నారు. బీసీలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, బీసీ రిజర్వేషన్ బిల్లును రెండు సభల్లో పాస్ చేసి గవర్నర్ కు పంపించామని.. గవర్నర్ బిల్లు పాస్ చేయకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అగ్ర కులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే సమయంలో తాము అడ్డుకోలేదని.. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే అడ్డుకుంటారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈశ్వర్ సింగ్,కాంగ్రెస్ నాయకులు మోరె రమేష్,షేక్ నిసార్ తదితరులు పాల్గొన్నారు.






కుప్పం ఎల్లోసింగం

రాష్ట్ర ముఖ్యమంత్రి, కుప్పం ముద్దుబిడ్డ మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సూచన మేరకు కుప్పం పట్టణంలో ఎలక్ట్రానిక్ వస్తువుల మేళ కుప్పం మండల సమావేశం మందిరంలో నిర్వహించడం జరిగింది. దేశంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలక్ట్రానిక్స్ వస్తువులపై జిఎస్టి తగ్గించడంపై కుప్పం నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలోకుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గారు, కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్..APSRTC ఉపాధ్యక్షులు శ్రీ పి ఎస్ మునిరత్నం గారు,కడ పీడీ గారు,టీటీడీ బోర్డునంబర్ శాంతారామ్ గారు,కడ సభ్యులు రాజకుమార్ గారు,మున్సిపాలిటీ చైర్మెన్ సెల్వరాజ్ గారు,మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ గారు, సత్యేంద్రశేఖర్ ఆర్ ఆర్ రవి గారు మున్సిపల్ కౌన్సిలర్స్ మరియు క్లస్టర్ ఇంఛార్జీలుయూనిట్ ఇంఛార్జీలు, తెలుగుదేశంపార్టీ ముఖ్యనాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.టీటీడీ బోర్డునంబర్ శాంతారామ్ గారు,కడ సభ్యులు రాజకుమార్ గారు,మున్సిపాలిటీ చైర్మెన్ సెల్వరాజ్ గారు,మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ గారు, సత్యేంద్రశేఖర్ ఆర్ ఆర్ రవి గారు మున్సిపల్ కౌన్సిలర్స్ మరియు క్లస్టర్ ఇంఛార్జీలుయూనిట్ ఇంఛార్జీలు, తెలుగుదేశంపార్టీ ముఖ్యనాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సమాచార హక్కు కమిషన్ కార్యాలయం లో - ఆర్టీఐ వారం వేడుకలు

## సమాచార హక్కు చట్టం, 2005 - 20 సంవత్సరాల ప్రస్థానం







మంగళగిరి, గుంటూరు,ఎల్లో సింగం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2005 అమలుకు 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆర్టీఐ వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిపుణులు, ప్రముఖులు, అధికారులు పాల్గొని దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, బాధ్యత, మరియు ప్రజా పాలనను బలపరిచే ఆర్టీఐ చట్టం ప్రాముఖ్యతపై చర్చించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీమతి టెలప్రోలు రజనీ, ఆర్టీఐ చట్టం రూపొందడానికి దారితీసిన కారణాలు మరియు ఆ చట్టం ఆధారమైన సూత్రాలపై స్పష్టతనిచ్చే శక్తివంతమైన ప్రసంగం చేశారు. ఆర్టీఐ చట్టం రూపకల్పనకు ప్రధాన ప్రేరణగా నిలిచిన సామాజిక కార్యకర్త శ్రీమతి అరుణా రాయ్ పాత్రను ఆమె ప్రశంసించారు.
రజనీ తన ప్రసంగంలో, సమాచార హక్కు వంటి చట్టాలు ప్రజలకు ప్రభుత్వంపై జవాబుదారీతనం కల్పిస్తాయని, ఇది ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరుస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం భావ వ్యక్తీకరణ స్వేచ్ఛతో పాటు సమాచార హక్కు కూడా ప్రతి పౌరునికి ఉన్న మౌలిక హక్కు అని గుర్తుచేశారు.
అదే విధంగా, ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడంలో, ప్రజా అవగాహన కార్యక్రమాలను నిర్వహించడంలో శ్రమిస్తున్న ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్ సిబ్బందిని ఆమె అభినందించారు.
కార్యక్రమంలో మాజీ సమాచార కమిషనర్ కాకర్ల చెన్నారెడ్డి పాల్గొని కమిషన్ పనితీరును మరింత సమర్థవంతంగా మార్చేందుకు విలువైన సూచనలు అందించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అత్యవసరమని ఆయన సూచించారు.
పి. శామ్యూల్ జోనథన్ ప్రస్తుత సమాచార కమిషనర్, కమిషన్ విధానాలను సులభతరం చేయడానికి తాను చేపట్టిన చర్యలను వివరించారు. ఆయన మాట్లాడుతూ, కేంద్ర సమాచార కమిషన్‌లో మాజీ కమిషనర్ హీరలాల్ సమారియా అమలు చేసిన ఉత్తమ పద్ధతులను ఆంధ్రప్రదేశ్ కమిషన్‌లో కూడా అమలు చేస్తానని, సాధ్యమైనంత వరకు అదే రోజు కేసు పరిష్కారం చేసే విధానం అమలు చేస్తానని తెలిపారు.
డా. చావలి సునీల్ సమాచార కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విస్తృత అవగాహన కార్యక్రమాల గురించి వివరించారు. ఇప్పటివరకు 900కు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, లక్షకు పైగా పౌరులకు సమాచార హక్కు ప్రాముఖ్యతను వివరించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమాలను మరింత విస్తరించి, ఆర్టీఐ సందేశం ప్రతి గ్రామానికి చేరేలా కృషి చేస్తానని చెప్పారు.
డా. చావలి సునీల్ తన తీర్పుల ద్వారా వేలాది మంది పౌరులకు న్యాయం చేకూరిందని పేర్కొన్నారు. తన సేవా తత్వాన్ని ఇలా వివరించారు
(చదువు %-% వినియోగించు %-% పంచు)ఆర్టీఐ వేడుకలు గత 20 సంవత్సరాల ఆర్టీఐ ప్రయాణాన్ని స్మరించుకోవటానికి మాత్రమే కాకుండా, భవిష్యత్తులో పారదర్శకత, సులభతరత మరియు ప్రజా సాధికారత పట్ల కమిషన్ యొక్క అంకితభావాన్ని మరొక్కసారి ప్రతిబింబించాయి అని తెలియ చేశారు.
అర్.టీ.ఐ.కమీషన్ కార్యాలయం లో అర్.టీ.ఐ.వేడుకలు నిర్వహించి కార్యకర్తలకు అండగా నిలబడుతూ సమాచార హక్కు చట్టం-2005 వారోత్సవాలు నిర్వహించటం శుభ పరిణామమని ఫోరం ఫర్ అర్.టీ.ఐ. జాతీయ అధ్యక్షులు పత్తిపాటి చంద్రమోహన్,ఉపాధ్యక్షులు మట్టా ప్రసాద్ జాతీయ కార్యదర్శి, రిజిస్టర్ బాడీ మెంబర్ బి.బి.వి.నరసింహారావు జాతీయ సహాయ కార్యదర్శి అజయ్ ప్రసన్న కుమార్ ఆనందాన్ని వ్యక్తపరిస్తూ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియచేసారు

# విద్యార్థి దశ కీలకం .....

## రాజా కళాశాలలో "అంతరిక్ష వారోత్సవాలు"(స్పేస్ వీక్) ముగింపు వేడుకలు

### ముఖ్య అతిథులుగా షార్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శ్రీనివాసరావు, రాజా కళా శాల చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు






బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
బొబ్బిలి పట్టణంలో ఉన్న రాజా కళాశా లలో గత మూడు రోజులుగా ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను కళాశాల స హాయ కార్యదర్శి రావు బదరీ, రాజా కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. వీరేంద్ర కు మార్,ప్రపంచ అంతరిక్ష కమిటీ చైర్మెన్ టి.హరికృష్ణ, కార్యదర్శి ఈ.ప్రదీప్ నా యుడు ల ఆధ్వర్యంలో అంతరిక్ష వారో త్సవాలను ఘనంగా నిర్వహించారు. శు క్రవారం అంతరిక్ష వారోత్సవాల ము గింపు సందర్భంగా ముఖ్య అతిథులు గా షార్ నుంచి మూడవ లాంచ్ ప్యాడ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. శ్రీనివాసరావు, రాజా కళాశాల చైర్మన్, మాజీ మంత్రి, ఆంధ్ర ప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చై ర్మన్ సుజయ కృష్ణ రంగారావు లు పా ల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ విద్యార్థులకు అంతరిక్ష అనుభ వాలను తెలియజేసే విధంగా ఈ మూ డు రోజులు బొబ్బిలి రాజా కళాశాలలో నిర్వహించిన వివిధ అంతరిక్ష, ప్రాజెక్టు లలో వివిధ పాఠశాలల నుండి, కళాశా ల నుండి ఎంతోమంది విద్యార్థులు పాల్గొని వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి ప్రజలకు తెలియజేసే విధం గా సైన్స్ ఎగ్జిబిషన్, అంతరిక్ష ప్రవేశం, ఇస్రో నిర్వహించిన ప్రయోగాత్మక ప్రాజె క్టులను విద్యార్థులు ఉపాధ్యాయుల సహాయంతో తయారుచేసి ప్రదర్శన నిర్వహించారు. ఇంతటి ప్రజలకు తెలియజేసే విధం గా సైన్స్ ఎగ్జిబిషన్, అంతరిక్ష ప్రవేశం, ఇస్రో నిర్వహించిన ప్రయోగాత్మక ప్రాజె క్టులను విద్యార్థులు ఉపాధ్యాయుల సహాయంతో తయారుచేసి ప్రదర్శన నిర్వహించారు. ఇంతటి సృజనాత్మక కార్యక్రమాన్ని బొబ్బిలిలో నిర్వహించ టానికి ముందుకు వచ్చిన రాజా కళాశా ల యాజమాన్యానికి, కళాశాల సిబ్బంది కి ఈ అంతరిక్ష వారోత్సవాల్లో పాల్గొన్న వివిధ పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థిని, విద్యార్థులకు షార్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు శు భాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థి దశ కీలకం అని యువత అంతరిక్ష పై అవగాహన పొం ది వివిధ సృజనాత్మక ప్రయోగాలు చేప ట్టే దిశగా కృషి చేయాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కళాశాల చైర్మన్, మాజీ మంత్రి, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు మాట్లాడుతూ బొబ్బిలి రాజా కళాశాలలో మూడు రోజులు ఇస్రో వారు నిర్వహించిన ఎగ్జిబిషన్ మన ప్రాంత విద్యార్థినీ, విద్యార్థులకు అంత రిక్ష ప్రయోగాలపై అవగాహన కలిగిందని తెలిపారు. విద్యార్థులకు ఇలాంటివి అవసరంతో పాటు అవగా హన కలుగుతుందని అన్నారు. అలాగే నేడు ప్రపంచ దేశాలతో మన దేశం పోటీ పడుతూ అంతరిక్ష ప్రయోగాలలో స్వ యం సమృద్ధి దిశగా పయనించి, మిగ తా దేశాలకు ఆదర్శంగా నిలవటం అభి నందనీయమని తెలిపారు. భవిష్యత్తు లో ప్రతీ విద్యార్థి కూడా ఒక సైంటిస్ట్, అంతరిక్ష నిర్వాహకుడిగా తయారు కావాలని అభిలషించారు. అంతరిక్ష వారోత్సవాలను తమ కళాశాలలో నిర్వహించిన ఇస్రో నిర్వాహకులకు రాజా కళాశాల చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకే తర బృందానికి అభినందనలు తెలియ జేశారు. ఇస్రో నిర్వాహకులు అయిన టి.హరికృష్ణ,ఈ.ప్రదీప్ నాయుడు మరి యు వారి బృందానికి కళాశాల చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు ధన్య వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకు లు,విద్యార్థులు,పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నా రు. యువత అంతరిక్ష పై అవగాహన పొంది వివిధ సృజనాత్మక ప్రయోగాలు చేపట్టే దిశగా కృషి చేయాలని విద్యార్థు లకు దిశానిర్దేశం చేశారు. అలాగే కళాశా ల చైర్మన్, మాజీ మంత్రి, అటవీ అభివృ ద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు మాట్లాడుతూ బొబ్బిలి రా జా కళాశాలలో ఇస్రో వారు ఈ మూడు రోజులు నిర్వహించిన ఎగ్జిబిషన్ మన ప్రాంత విద్యార్థినీ, విద్యార్థులకు అంత రిక్ష ప్రయోగాలపై అవగాహన కలిగింద ని తెలిపారు. విద్యార్థులకు ఇలాంటివి మరి ఎన్నో పరిజ్ఞానం కొరకు అవసరమ ని అన్నారు. అలాగే నేడు ప్రపంచ దేశా లతో మన దేశం పోటీ పడుతూ అంతరి క్ష ప్రయోగాలలో స్వయం సమృద్ధి దిశ గా పయనించి మిగతా దేశాలకు ఆద ర్శంగా నిలవటంఅభినందనీయమని, భవిష్యత్తులో ప్రతీ విద్యార్థి కూడా ఒక సైంటిస్ట్, అంతరిక్ష నిర్వాహకుడిగా త యారు కావాలని ఆయన ఆకాంక్షించా రు. అంతరిక్ష వారోత్సవాలను తమ కళా శాలలో నిర్వహించిన ఇస్రో నిర్వాహకు లకు కళాశాల చైర్మన్ గా కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల అధ్యాపక మరి యు అధ్యాపకేతర బృందానికి అభినం దనలు తెలిపారు. ఇస్రో నిర్వాహకులు అయిన టి.హరికృష్ణ, ఈ.ప్రదీప్ నాయు డు మరియు వారి బృందానికి హృద య పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు, పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# జిఎస్టీపై చివరి వ్యక్తి వరకు అవగాహన కల్పించాలి

**- సామాన్యుల్లో కొనుగోలు సామర్థ్యాన్ని పెంచాలి**

**-ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, జేసీ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి**





పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టి 2.0 సంస్కరణలపై చివరి వ్యక్తి వరకు అవగాహన కల్పించాలని, తద్వారా సామాన్యుల్లో కొనుగోలు సామర్థ్యం మరింత పెరగాలని శాసనసభ్యులు బోనెల విజయచంద్ర పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్స్ ఎగ్జిబిషన్ కమ్ సేల్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ దేశంలో రెండు రకాల తరగతులు ఎక్కువగా ఉన్నారని, అందులో పేద, మధ్య తరగతులు ఎక్కువగా ఉన్నారని అన్నారు. వీరందరూ నిన్నటి వరకు కొనుగోలు చేసుకునేందుకు చాలా ఇబ్బందులు పడేవారని, దీన్ని మార్చాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 పేరుతో సంస్కరణలను తెచ్చిందని పేర్కొన్నారు. దీనివలన ప్రతీ ఒక్కరిలో కొనుగోలు శక్తి పెరుగుతుందని వివరించారు. ముఖ్యంగా రైతులకు ఉపయోగపడేలా పార్మింగ్ ఎక్విప్మెంట్స్ ధరలు చాలా వరకు తగ్గాయని, దీంతో రైతులు చాలా ఆనందంగా ఉన్నారని అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థకి వెన్నుముకగా ఉండే ఎంఎస్ఎంఈలను ఒక మంచి స్లాబ్ లోకి తీసుకురావడం వల్ల ప్రతి ఒక్క ఎంఎస్ఎంఈకి లబ్ధి చేకూరనుందని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎప్పుడూ ఒకటే ఆలోచన చేస్తుందని, పేద ప్రజలకి, మధ్య తరగతి కుటుంబాలకి ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, వారికి ఒకటే ఆలోచన చేస్తుందని, పేద ప్రజలకి, మధ్య తరగతి కుటుంబాలకి ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, వారికి ఎప్పుడూ ఒక సర్వీస్ మోటోలో పనిచేయాలని పన్నులన్నింటినీ తగ్గించడం జరిగిందని అన్నారు. దీనివలన ప్రతీ ఒక్కరిలో కొనుగోలు శక్తి పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అవగాహన లోపంతో కొందరు వ్యాపారులు పాత ధరలకే అమ్ముతున్నారని, దీనిని అరికట్టాల్సిన బాధ్యత కూడా మనందరిపై ఉందని హితవు పలికారు. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులకు సంబంధించి శుక్ర, శని వారాల్లో సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్ క్రింద తగ్గించిన టాక్స్ తో విక్రయాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలనే ఈ ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం పలు మార్గదర్శకాలు విడుదల చేసిందని, ఆ మార్గదర్శకాలపై అందరికి అవగాహన అవసరం అన్నారు. జీఎస్టీ తగ్గించడం ఒక ఎత్తు అయితే, ఆ తగ్గించిన ధరలు ప్రజలకు తెలియజేయాల్సి ఉందన్నారు. కొందరు వర్తకులు తగ్గించిన ధరలకు ఇవ్వకపోతే ప్రజలే అడిగి తీసుకునే స్థితికి తీసుకురావాలన్నారు. అందుకు వారికి అవగాహన కల్పించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలు చేపడుతుందని ఆయన వివరించారు.జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సామాన్యుల కొనుగోలు సామర్థ్యం పెంచాలనే లక్ష్యంతో, సామాన్య ప్రజలకి దరలు అందుబాటులో ఉంచేందుకు జీఎస్టీ 2.0ను అమల్లోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ, ప్రతీ రోజు గృహ అవసరాలకు సంబంధించి కొనుగోలు చేస్తేనే వుంటారు. టూత్ పేస్ట్ నుంచి బెంజ్ కారు దాకా ప్రతి ఒక్క దాని పైన జీఎస్టీ ఉంటుందన్నారు. కొన్ని పథకాలు అర్హులకు మాత్రమే లబ్ధి చేకూరుతుందని, కానీ ఈ జీఎస్టీ 2.0 ద్వారా ప్రతీ ఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు. సుమారు గత 15 రోజుల నుండి గ్రామాల్లో జీఎస్టీ 2.0 పై పలు వస్తువులపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా కొనుగోలు చేసే సమయంలో ప్రశ్నించేతత్వం వస్తుందన్నారు. జనజాగృతి మేళాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంలో ఉత్సాహంగా పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలిపారు. కొనుగోలు చేసిన సామాగ్రిపై పాత ధర ఉంటుందని, దానిపై మీకు డిస్కౌంట్ ఇస్తే అది డిస్కౌంట్ ఇచ్చినట్లు ఉంటోందని, కానీ ప్రభుత్వం అందిస్తున్న జీఎస్టి రేట్ తగ్గించడం వల్ల వచ్చిన డిస్కౌంట్ లాగా ఉండదన్నారు. అందుకు ప్రతీ ఉత్పత్తి పై నూతన జీఎస్టీ తరువాత ధరలను స్టిక్కరింగ్ చేయాలన్నారు. ప్రజలకి లబ్ధి చేకూరేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని వారికి అర్థమైయేలా వివరించాలన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా వచ్చే లాభాన్ని చివరి వ్యక్తి వరకూ తీసుకొని వెళ్లినట్లయితే మనం విజయం సాధించినట్లేనని జేసీ అన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ డెప్యూటీ కమిషనర్ డేవిడ్ అనిల్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ వి.గజలక్ష్మి, కెకెఎం ఎలక్ట్రానిక్స్, సౌందర్య ఎంటర్ ప్రైజెస్, మణి ఎలక్ట్రానిక్స్ తదితర సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఖాళీ స్థలాల నుంచి ఆదాయం తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ డా.ఎస్.ప్రభాకరరెడ్డి**



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిలో వ్యవసాయ, ఉద్యానవన పంటలను వేసి, ఆ గ్రామాలకు ఆదాయం వచ్చేలా ఆలోచన చేస్తున్నామని, అందుకు తగిన విధంగా ప్రణాళికలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్.ప్రభాకరరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఖాళీ ప్రభుత్వ భూముల నుంచి ఆదాయం తీసుకురావడమే కాకుండా, జిల్లాలోని అన్ని చెరువులను ఫిష్ ట్యాంకులుగా మార్చేందుకు ఆలోచన చేసినట్లు కలెక్టర్ వివరించారు. తద్వారా ప్రభుత్వానికి ఆదాయం రావడమే కాకుండా ప్రజలకు, రైతులకు ఉపాధి కల్పించినట్లు అవుతుందని స్పష్టం చేసారు. ఖాళీ ప్రభుత్వ భూములకు సంబంధించి సర్వే మరియు భూరికార్డుల అధికారుల నుంచి వివరాలు తీసుకొని, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆ భూమికి అనుకూలమైన పంటలను వేసేలా ప్రణాళికలు రచించుకోవాలని పేర్కొన్నారు. ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలు వంటివి ఉంటే వాటిని ఉపాధి హామీ పథకం కింద జంగిల్ క్లియరెన్స్ చేయించేలా ప్రతిపాదనలను ఇవ్వాలని సూచించారు. అలాగే జిల్లాలో 2 వేల పైచిలుకు చెరువులు, కుంటలు ఉన్నాయని, అవి వృథాగా ఉండరాదని, వాటి అభివృద్ధికి కూడా ప్రణాళికలను రూపొందించాలని, చెరువులు, కుంటలు ఉన్నాయని, అవి వృథాగా ఉండరాదని, వాటి అభివృద్ధికి కూడా ప్రణాళికలను రూపొందించాలని,కనీసం 6 అడుగుల లోతున ఏడాది మొత్తం నీరు నిల్వ ఉండేలా ప్రతిపాదనలను, అంచనాలను ఈ నెల 20వ తేదీలోగా సిద్ధం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. వీటికి సంబంధించిన మండలస్థాయి. ప్రతిపాదనలను ఎంపీడీఓల ద్వారా ఈ నెల 23లోగా పీడీ డ్వామా, యస్ఈ ఇరిగేషనుకు, 25నాటికి జిల్లా కలెక్టర్ అనుమతి కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. ఇప్పటికే సిద్ధంగా ఉన్న భూముల్లో వ్యవసాయ, ఉద్యానవన, పట్టు సాగు పంటలతో పాటు మత్స్య సంపద ఏర్పాటుకు సిద్ధం చేయాలని, ఈ భూముల నిర్వహణను ఆసక్తి గల ఎస్.హెచ్.జిలకు అప్పగించాలని, ఇందులో విభిన్న ప్రతిభావంతులకు, మహిళలకు, యువతకు తొలి ప్రాధాన్యతను ఇస్తూ వేలం ద్వారా కేటాయించాలని తెలిపారు. గ్రామాల్లో ఉండే ప్రభుత్వ భూములు ప్రభుత్వ ఆస్తిగానే ఉంచుతామని, ఇందులో ఎటువంటి సందేహం వద్దని స్పష్టం చేసారు. జిల్లాలో ఉండే అన్ని చెరువులు, కుంటలను ఫిష్ ట్యాంకులుగా మారుస్తామని, ఆసక్తి గల వారితో చేపల పెంపకం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఏడాది 10 వేల మందిని వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ఆలోచన చేస్తున్నామని, అందులో భాగంగా వ్యవసాయ అనుబంధ రంగాల నుంచి సుమారు 5 వేల మంది వ్యాపారవేత్తలను సిద్ధం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన, పట్టు, మత్స్య శాఖల ద్వారా చేపట్టబోయే కార్యక్రమాలపై ఔత్సాహిక వ్యాపారవేత్తలకు పూర్తిస్థాయిలో ముందుగా అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే వారికి విత్తనం దగ్గర నుంచి మార్కెటింగ్ సదుపాయం వరకు అవసరమైన శిక్షణను ఇస్తూ, రుణాలను కూడా మంజూరు చేసేలా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రైతులు అధిక ఆదాయం పొందేలా లాభసాటి పంటలపై రైతులు దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, ఐటిడిఏ ఏపీఓ ఎ.మురళీధర్, జిల్లా ఉద్యానవన అధికారి కె.యస్.ఎన్.రెడ్డి, జిల్లా సూక్ష్మ నీటిపారుదల అధికారి వి.రాధాకృష్ణ, ఏపీ మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ వై.విమల, జిల్లా మత్స్య శాఖాధికారి టీ.సంతోష్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేనిదే బాణసంచా అమ్మరాదు



విజయవాడ, ఎల్లో సింగం :

అనుమతి లేనిదే బాణాసంచా అమ్మరాదని, వీధి విక్రయదారులు నిర్దేశిత ప్రదేశాలలోనే బాణాసంచా అమ్మ వలెనని డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనం నందు మీటింగ్ హాల్లో దీపావళి సందర్భంగా బాణసంచా అమ్మకం దారులతో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే. అర్జునరావు, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి వెంకటనారాయణ సంయుక్తంగా సమావేశం నిర్వహించారు.

# కొత్త చెరువు శ్మశాన వాటికి శాశ్వత పరిష్కారం

**- పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**-హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కొత్తచెరువు ప్రజలు**





కొత్త చెరువు:(ఎల్లో సింగం )
కొన్ని దశాబ్దాలుగా పరిష్కారం కాని శ్మశాన వాటికకు ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో కొత్తచెరువు రెవిన్యూ అధికారులు శాశ్వత పరిష్కారం చూపారు. కొత్త చెరువు గ్రామస్తులకు కొన్ని దశాబ్దాలుగా నెరవేరని శ్మశాన వాటికకు మండల రెవెన్యూ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులతో కలసి శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆ ప్రాంతంలో పర్యటించి శ్మశాన వాటికను పరిశీలించారు. కొత్త చెరువు పంచాయతీలోని సర్వే నెంబర్ 1451/1,2,3 లోని విస్తీర్ణం లో ఉన్న 3.25 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి సూచన మేరకు రెవిన్యూ అధికారులు,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తచెరువు పంచాయతీకి శ్మశాన వాటికకు అప్పగించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, కొత్త చెరువు గ్రామ ప్రజలకు కలగా మిగిలిపోయి కొన్ని దశాబ్దాలుగా నెరవేరని శ్మశాన వాటికకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో నేటితో పరిష్కారమైందని పేర్కొన్నారు. ఈ సమస్య ఎన్నో ఏళ్లుగా ఉందని గ్రామస్థులు స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి కి,తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. కొత్త చెరువు స్మశాన వాటికకు మండల రెవిన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి రైల్వే ట్రాక్ సమీపంలోని నల్లగుట్ట కొండ వద్ద ఉన్న 3.25 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిని ఎంపిక చేసినట్లు తెలిపారు ఈ భూమికి దారి చూపి ఎలాంటి సమస్య లేకుండా పరిష్కారం చూపించడం జరిగిందని వెల్లడించారు. స్మశాన వాటికకు శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి మండల రెవెన్యూ అధికారులకు కొత్తచెరువు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి తోపాటు మండల రెవిన్యూ అధికారులు రామాంజినేయులు ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,స్థానిక కూటమి పార్టీల నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు, వలిపి శ్రీనివాసులు ,రామకృష్ణ ,కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, రాజు, స్థానిక టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జీడి నెల్లూరుకి రాష్ట్ర హెూం మంత్రి అనిత

### దేవళం పేటలో ఏర్పాట్లను పర్యవేక్షించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



వెదురు కుప్పం (ఎల్లో సింగం )
చిత్తూరు జిల్లా, వెదురు కుప్పం మండలం, దేవళంపేటలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన నేపథ్యంలో.రాష్ట్ర హెూం శాఖ మంత్రి శ్రీమతి అనిత శనివారం (11-10-25) గంగాధర నెల్లూరులో పర్యటించనున్నారు. దీనికి సంబంధించి, శుక్రవారం సాయంత్రం చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు దేవళం పేటకు చేరుకుని, ఇక్కడ కూటమి నాయకులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అంతేకాకుండా దేవళం పేటలో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ విషయమై జీ.డీ.నెల్లూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,దళిత సంఘాల నేతలతో సమాలోచనలు చేసారు.స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బహిరంగ సభను విజయవంతం చేయాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వారికి దిశ నిర్దేశం చేశారు. అదే సమయంలో ఉన్నతాశయంతో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపునిచ్చారు. చిత్తూరు శ్రీ ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారితో పాటు చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, వెదురు కుప్పం మండల పార్టీ అధ్యక్షులు లోకనాధ రెడ్డి, యాదవ సాధికార జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, పెనుమూరు మండలం టిడిపి మండలాధ్యక్షులు రుద్రయ్య నాయుడు,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తలారి రెడ్డెప్ప, మాజీ జిల్లా పార్టీ కార్యదర్శి మోహన్ మురళీ , స్థానిక కోటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



విజయనగరం ఎల్లో సింగం న్యూస్
ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈరోజు క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు "ప్రజాదర్బార్" నిర్వహించి ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.



విజయనగరం ఎల్లో సింగం న్యూస్
పార్టీలో చేరికలు
విజయనగరం మండలం, పినవేమలి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు శ్రీ నక్కాన శ్రీను, శ్రీ అలబోను సాధురావు, అలబోను నారాయుడు, అలబోను సింహాచలం గార్లతో పాటు సుమారు 50 కుటుంబాల వారు ఈరోజు పార్టీ కార్యాలయంలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీ చేరడం జరిగింది.

## పేర్ని నానిపై కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సీరియస్..



కృష్ణాజిల్లా, మచిలీపట్నం :ఎల్లో సింగం
ఆర్ పేట సీఐపై పేర్ని నాని వ్యవహరించిన తీరుపై ఆగ్రహంసీఐ విధులకు ఆటంకం కలిగించేలా వ్యవహరించిన పేర్ని నానిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం..ఇటీవల మెడికల్ కాలేజ్ వద్ద జరిగిన నిరసన కేసులో కొంత మందికి నోటీసులు ఇచ్చివిచారిస్తున్నాం - ఎస్పీఅందులో భాగంగా A8గా ఉన్న మేకల సుబ్బన్న అనే వ్యక్తిని కూడా స్టేషన్ కు పిలిపించి విచారిస్తున్నాం..సుబ్బన్నను విచారిస్తున్న సమయంలో పేర్ని నానిగ్రూపుగా పోలీస్ స్టేషన్ కు వచ్చారు..SHO ఛాంబర్ లోకి వచ్చి విచారణ అధికారి అయిన సీఐని బెదిరించేలా పేర్ని నాని మాట్లాడారుదీన్ని జిల్లా పోలీస్ శాఖ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం.. సీఐ విధులకు ఆటంకం కల్పించడమే కాకుండా దురుసుగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదుపోలీస్ స్టేషన్ కు రావడం తప్పులేదు - ఎస్పీఎవరైనా పోలీస్ స్టేషన్ కు వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చు..అంతేగానీ విచారణ ఎదుర్కొంటున్న వ్యక్తిని విడిపించుకుని వెళ్లిపోతా అనడం సరికాదుపోలీసులతో మాట్లాడేటప్పుడు గౌరవంగా మాట్లాడాలిమేం కూడా అదే గౌరవంతో మాట్లాడుతాం గ్రూపులుగా వచ్చి గలాటా సృష్టించడం సరైన పద్ధతి కాదుదీనిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

## నెల్లూరు జిల్లాలో రేపు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

అమరావతి, ఎల్లో సింగం
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు అమరావతి సచివాలయం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్లనున్న సీఎం నెల్లూరు చేరుకోనున్నారు. నెల్లూరు అర్బన్ లోని మైపాడు గేట్ వద్ద చిరు వ్యాపారుల కోసం ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. 30 కంటైనర్లతో సిద్ధం చేసిన 120 షాప్ లను సీఎం పరిశీలించనున్నారు. అనంతరం వెంకటాచలం మండలం, ప్రారంభిస్తారు. అక్కడి విద్యార్థులతో ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. ప్రాజెక్టులు, ఎడగాలిలో నూతనంగా నిర్మించిన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అనంతరం సాయంత్రం 6.30 గంటలకు సీఎం విజయవాడ చేరుకోనున్నారు.

## నందిగామ ఏరియా హాస్పిటల్ డాక్టర్ మౌనిష్ పాప ఉయ్యాల వేడుకలలో

### ఏరియా హాస్పిటల్ చైర్మన్ హాస్పటల్ సూపర్డెంట్




నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్
ఏరియా హాస్పిటల్ డాక్టర్ మౌనిష్ రమ్య గార్ల పాప ఉయ్యాల వేడుకలలో ఏరియా హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు హాస్పటల్ సూపర్డెంట్ కె.వి సత్యనారాయణ నిజాలు వేడుకలో పాల్గొని పాపను ఆశీర్వదించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ డాక్టర్స్ ఆల్ డిపార్ట్మెంట్స్ పాల్గొని పాపని ఆశీర్వదించడం జరిగింద

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in

# హ్యాట్సాఫ్ సవితమ్మ

- విజయవాడ-గుంటూరు రహదారిపై రోడ్డు ప్రమాదం
- రోడ్డు ప్రమాద బాధితుడికి సపర్యాలు చేసిన మంత్రి
- తన ఎస్కార్ట్ వాహనం ద్వారా ఆసుపత్రికి తరలింపు
- మంత్రి సవిత స్పందించిన తీరుపై ప్రశంసల వెల్లువ





రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మరోసారి తన మానవత్వాన్ని చూపారు. అధికార దర్పం కంటే ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే ఆమెకు అలవాటుగా మారింది. రోడ్డుపై ప్రమాదానికి గురై నిస్సహాయస్థితిలో పడివున్న వృద్ధుని లేపి, సపర్యాలు చేశారు. తన కాన్వాయ్ లోని వాహనంలోకి ఎక్కించి సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ దృశ్యాన్ని చూసిన వాహనదారులు, పాదాచారులు మంత్రి సవిత మానవత్వాన్ని కొనియాడారు. శుక్రవారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో విజయవాడలో గాంధీ శిల్ప బజార్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించి, తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయానికి మంత్రి సవిత బయలుదేరారు. క్యాంపు కార్యాలయం సమీపంలోకి రాగానే విజయవాడ-గుంటూరు హైవేపై వడ్డేశ్వరం వైపు ద్విచక్ర వాహనంపై వృద్ధుడు వెలుతున్నాడు. తీవ్ర అనారోగ్యంతో వృద్ధుడు వెలుతున్న వాహనంపై నుంచి రోడ్డుపై పడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. అదే సమయంలో అటుగా వెలుతున్న మంత్రి సవిత...తన కాన్వాయ్ ను ఆపి, వృద్ధుడికి నీరు తాగించి సపర్యాలు చేశారు. 108 వాహనం వచ్చే వరకూ ఆగకుండా, కొద్దిగా తేరుకున్న వృద్ధుడిని తన ఎస్కార్ట్ వాహనంలో సమీపంలో ఉన్న ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. హైవైపై ప్రమాదం చోటుచేసుకోవడంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఎటువంటి అధికార దర్పం చూపకుండా మంత్రి సవిత స్పందించిన తీరు చూసి వాహనదారులు, పాదాచారులు కొనియాడారు. గతంలోనూ ఇదే రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలోనూ మంత్రి సవిత స్పందించిన తీరును గుర్తు చేస్తూ ప్రశంసలు కురిపించారు.

## ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ

- ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం
- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



(శ్రీకాకుళం)ఎల్లో సింగం

శ్రీకాకుళం నియోజకవర్గ ప్రజల కోసం ఎమ్మెల్యే గొండు శంకర్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు నియోజకవర్గంలోని గార, శ్రీకాకుళం రూరల్ మండలం, శ్రీకాకుళం టౌన్ నుంచి పెద్ద ఎత్తున ప్రజలు విశాఖ ఎ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకొని వినతులను శుక్రవారం అందజేశారు. ప్రతి ఒక్కరి సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కారం మార్గం చూపిస్తామని శంకర్ అన్నారు. కూటమి పాలనలో అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గత ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించక పోవడంతో పెద్ద ఎత్తున నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు అందుతున్నాయన్నారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్యం, విద్యుత్, డ్రైన్లు, సాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వినతులు అందుతున్నాయని వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కించే దిశగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తున్నామని ప్రజాప్రభుత్వంగా ప్రజలతో మన్ననలు అందుకున్నామని వివరించారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి, అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని శంకర్ వివరించారు. ఇళ్లు కావాలని పెద్ద ఎత్తున వినతులు అందుతున్నాయని రాష్ట్ర మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఒక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జయకృష్ణ



సీతంపేట అక్టోబర్ 10(ఎల్లో సింగం)

సీతంపేట మండలంలో పలు అభివృద్ధి పనులకుస్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ శుక్రవారంశంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పనులు నాణ్యత ప్రమాణాలుపాటించి చేపట్టాలన్నారు. సీతంపేట గిరిజనసంక్షేమ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ మౌలికవసతులు కల్పన నిమిత్తం రూ.167.50 లక్షలురూపాయలతో నిర్మించబోయే పనులు ప్రారంభశంఖుస్థాపన పంచాయితీ పరిధిలో తురాయిపువలస హెచ్.ఎన్. టి. సి. ఫారం వద్ద రూ.100 లక్షలతోగిరిజన బహుళార్ధ సాధక మార్కెట్ సెంటర్లుశంఖుస్థాపన రూ.120. లక్షలతో దబర మీదుగాగుడ్డిమీదగూడ నుండి కుమ్మరగండి వరకునిర్మించిన సి. సి. రోడ్డు పనులకు శంకుస్థాపనచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సంధ్యారాణి. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నీలంనాయుడు. ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ఇంజనీర్ రమాదేవి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ఇంచార్జ్ నాగభూషణ్. డిప్యూటీ ఎంపీడీవోరామకృష్ణ, సవర తోట మోఖలింగం. ఐ టిడిపి కో ఆర్డినేటర్ ఇమరకపవన్. హెచ్ ప్రసాద్. మండంగి విశ్వనాథం. కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే బేబినాయన సత్కారం





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ మున్సిపాలిటీ అవార్డుకు బొబ్బిలి పట్టణం ఎంపికవ్వడానికి ముఖ్య కారకులైన పారిశుద్ధ్య కార్మికులను శుక్రవారం ఎమ్మెల్యే బేబినాయన బొబ్బిలి పురపాలక కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ బొబ్బిలికి స్వచ్ఛ మున్సిపాలిటీ అవార్డు దక్కడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర చాలా కీలకమని అన్నారు, పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేమని అన్నారు.వారు లేకపోతే ప్రజారోగ్యం కుంటుపడుతుందని అన్నారు, కోవిడ్ సమయంలో తమ ప్రాణాలని సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించిన తీరు మరువలేనిదని ఎమ్మెల్యే బేబినాయన కొనియాడారు.వారి యొక్క కృషి, బాధ్యత వలన రాష్ట్ర స్థాయి లో బొబ్బిలి పేరు మారుమోగిందని తెలియజేశారు,ఈ అవార్డు బొబ్బిలి ప్రజలకి ఇచ్చిన బహుమతి అని, బొబ్బిలి పట్టణానికి వారివలన దక్కిన అపూర్వ గౌరవమని అన్నారు. బొబ్బిలి పేరును జాతీయ స్థాయిలో నిలుపుతారని, రానున్న రోజుల్లో ఇంకా మంచి పేరు తేవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, కమిషనర్ ఎల్. రామలక్ష్మి కౌన్సి లర్ లను, మున్సిపల్ సిబ్బందిని అభి నందించారు.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఎమ్మెల్యే బేబినాయన భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, మున్సి పల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి , వార్డు కౌన్సిలర్లు, ఇన్ ఛార్జ్ లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు...

## మండలంలో పంటకోత ప్రయోగాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులు




శృంగవరపుకోట ఎల్లో సంఘం

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలంలో వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో రెవిన్యూ కార్యాలయం ఆవరణంలో పంటకోత ప్రయోగంపై శిక్షణ కార్యక్రమం డివిజనల్ డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎల్ వి రామా చంద్రరావు మండల వ్యవసాయ అధికారి కే వి రామ్ ప్రసాదు మాట్లాడుతూ పంట కోత ప్రయోగం రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సర్వే నంబర్లలో 5-5 స్థలంలో పంట కూత నిర్వహించి దిగుబడిని అంచనా వేయాలని అలానే ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క వ్యవసాయ శాఖ సహాయకులు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు

# “ప్రతి మహిళకు – భద్రతా హక్కు!”

- మహిళల సమస్యల పరిష్కారానికి త్వరలో ఆన్‌లైన్ పోర్టల్
- బాధితులకు భద్రంగా, గోప్యంగా ఫిర్యాదు అవకాశం
- సమస్య అయితే వెంటనే స్పందన, కఠిన చర్యలు
- విద్యార్థులు విద్య, కెరీర్‌పై దృష్టి సారించాలి..
- కురుపాం ఘటనను సుమోటోగా స్వీకరించాము.
- చదువులో దృష్టి, చట్టాలపై అవగాహన అవసరం
- సోషల్ మీడియాలో వేధింపులకూ కఠిన చర్యలే
- ఏపీని మహిళలకు భద్రతా రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ

విజయవాడ, అక్టోబర్ 10(ఎల్లో సింగం):

బాలికలు, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడినా, సోషల్ మీడియాలో తప్పుగా పోస్ట్ చేసినా కఠిన చర్యలు తప్పవని ఏపీ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని యూజీసీ ఉమెన్స్ స్టడీ సెంటర్, ఏపీ మహిళా కమిషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ వన్ టౌన్‌లోని కేబీఎన్ కళాశాలలో స్పాట్ లైట్ సెషన్ ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రతి యేడాది అక్టోబర్11న జరుపుకుంటున్నామని, కాని బాలికా దినోత్సవాలు అంటూ ఒక్క రోజు జరుపుకోవడం కాదు.. ఏడాది మొత్తం అవగాహన సదస్సులు జరుపుకున్నప్పుడే అద్భుత ఫలితాలు సాధించగలమన్నారు. దీంతో సమాజంలో సైతం మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చిన్నారులు, బాలికలు, మహిళలు స్వేచ్ఛగా,సంతోషంగా జీవించే హక్కు కలిగి ఉన్నారని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. బాలికలు, మహిళలు చదువుకునే సమయంలో, ఉద్యోగ విధుల్లో ఉన్నసమయంలో ఎటువంటి భయం లేకుండా జీవితం కొనసాగించేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. పని ప్రదేశంలో అఘాయిత్యాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

రాష్ట్ర మహిళా కమిషన్ విధులు, విధానాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని శైలజ సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ మహిళా చట్టాలపై అవగాహన పెంచేలా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు, బాలికలు స్వయంగా తమ కార్యాలయానికి రాలేని పరిస్థితులు ఉండటం, మరోక సందర్భంలో తమ వివరాల గోప్యత వంటి విషయాలను గుర్తించి ఆన్ లైన్ పోర్టల్ ను సిద్ధం చేస్తున్నామన్నారు. సదరు పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేస్తే ఆ ఫిర్యాదు స్టేటస్ కూడా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చన్నారు. తమ వద్దకు ఫిర్యాదుల్లో ఎక్కువగా తెలిసీ తెలియని వయస్సులో చేసిన పొరపాట్ల వల్ల జరుగుతున్నాయని గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు వారిలో చైతన్యాన్ని తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవల బాలికల నుంచి ఒక ప్రశ్న తరుచూ ఎదురవుతుందని, బాలికలు, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఆలస్యం అవుతుందన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహిళలపై అఘాయిత్యాయాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా దేశంలోనే మొదటి




రాష్ట్రంగా మన ఏపీని నిలపాలన్న ఆలోచనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. మరోకరు అలాంటి తప్పుడు పనులు చేయకుండా భయపడే విధంగా చట్టాలు ఉండాలని విద్యార్థుల నుంచి పెద్ద సంఖ్యలో విజ్ఞప్తులు రావడం హర్షనీయమన్నారు.

చట్టాలపై అవగాహన సదస్సులు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడంతో పాటు విద్యలో ఒక భాగం చేయాలన్న ఆలోచన చేస్తున్నామని శ్రీమతి. రాయపాటి శైలజ తెలిపారు. కురుపాం ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా తీసుకోవడం జరిగిందన్నారు. అక్కడికి వెళ్లి పరిస్థితులను అంచనా వేయడం జరిగిందన్నారు.

ముందుగా మారపు ట్రస్ట్ ఛైర్మన్ ఆర్. సుయజ్‌తో రాయపాటి శైలజ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మహిళలపై నేడు జరుగుతున్న అఘాయిత్యాలు, సోషల్ మీడియా వేదికగా వేధింపులు ఇలా పలు అంశాలపై అడిగిన ప్రశ్నలకు రాయపాటి శైలజ విపులంగా సమాధానాలు చెప్పారు. విద్యార్థినీలు అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానాలు చెప్పడంతో పాటు వారిలోని జిజ్ఞాసను ప్రశంసించారు. అనంతరం కేబీఎన్ కళాశాల ఉపాధ్యాయ, అధ్యాపక బృందం రాయపాటి శైలజను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి మెమోంటో బహుకరించారు. కార్యక్రమంలో కళాశాల బాలికలు పాల్గొన్నారు.

# నూతన జీ ఎస్టీతో అనేక లాభాలు

## ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ శిరీష దేవి

### నూతన పంచాయతీ భవనం నిర్మాణంకై శంకుస్థాపన

కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన జీ ఎస్టీ విధానం సామాన్య మధ్య తరగతి ప్రజానీకానికి చాలా ఉపయోగకరంగా ఉందని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ శిరీషదేవి అన్నారు. మారేడుమిల్లి మండలం కేంద్రంలో శుక్రవారం ఆమె నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ సౌజన్యంలో సూపర్ జీ ఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన నూతన జీ ఎస్టీ విధానం పై కలిగే లాభాలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ప్రభుత్వ యంత్రాంగం పై ఉందన్నారు. అలాగే విద్య, వైద్యం, గృహోపకరణాలు మరియు నిత్యావసర వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు ఇలా చాలా రంగాల్లో కలిగే లాభాలపై అవగాహన కలిగించారు. అలాగే ప్రతీ షాపు తిరిగి తిరిగి కరపత్రాల ద్వారా ప్రచారం చేశారు. షాపులు యజమానులు వినియోగ దారులకు అవగాహన కల్పించాలని సూచించారు.

**మౌళిక సదుపాయాల కల్పనకి శ్రీకారం**

**అటవీ శాఖ చెక్ పోస్ట్ తనిఖీ**

**మౌళికసదుపాయల కల్పనలో కూటమి ప్రభుత్వం పూర్తి**

పారదర్శకంగా వ్యవహారిస్తున్నామని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ శిరీషదేవి అన్నారు. మండలంలోని కుండాడ గ్రామంలో శుక్రవారం నూతనంగా మంజూరు అయిన పంచాయతీ భవనం నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిలో గౌరవ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ అభివృద్ధిని జోడెడ్లు బండిలాగా నడిపిస్తున్నారని కొనియాడారు. అలాగే పంచాయతీ భవనం నిర్మాణం ప్రజలు దగ్గరుండి పూర్తి నాణ్యత తో చేయించుకోవాలని కోరారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తనకు తెలియ జేస్తే పరిస్కారం చేస్తామని హామీ ఇచ్చారు. పంచాయతీ రాజ్ మరియు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు ద్వారా చేపట్టే పంచాయతీ భవనం నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలని



సూచించారు. అలాగే పలువురు సమస్యలపై ఎమ్మెల్యే కి విన్నవించగా వెంటనే సంభంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిస్కారం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబు రమేష్, మండల పార్టీ అధ్యక్షులు గురుకు శేషు కుమార్, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభానీ, రాష్ట్ర ఎస్టీ కమిషన్ డైరెక్టర్ గొర్లె దెబోరా సునీత,,తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు గురుకుశేష్ కుమార్, ఎంపీటీసీ కొరగాని సువర్ణరాజు ఎస్టీ కమిటీ మెంబర్ గొర్లె సునీత జనసేన మండల అధ్యక్షులు మల్లా దుర్గాప్రసాద్ బిజెపి మండల అధ్యక్షులు రేవుల రామకృష్ణారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి కర్రీ సన్యాసిరెడ్డి మండల ఉపాధ్యక్షులు దుడ సువర్ణ కర్ణ కుమార్, సొసైటీ డైరెక్టర్ ముర్ల రమణ, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ వెగి అమ్మాజీ ఎంపిటిసి సాధల బున్నమ్మ. సర్పంచులు సార్ల రమాదేవి వీరవల్లి జార్జి బాబు సాధల ప్రేమ్ కుమార్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ పాము రాంబాబు,అందాల సూర్యనారాయణ రెడ్డి , సీనియర్ నాయకులు సార్ల మంగిరెడ్డి, పోడియం కన్నపుదొర, కంగల గంగరాజు, బొదులూరు మంగిరెడ్డి సాధల రవీంద్రారెడ్డి, బోదులూరు రమణారెడ్డి గణేష్. చెదల వెంకటరెడ్డి చెదల బొజ్జమ్మ తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సచివాలయ ఉద్యోగులకు న్యాయం చేస్తాం!

## సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి

### - మంత్రి బాల వీరాంజనేయస్వామి



అమరావతి, (ఎల్లో సింగం):

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులసమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని గ్రామ, వార్డు సచివాలయాలు మరియు వాలంటీర్ల శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత కొద్ది రోజులుగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు శాంతియుత నిరసనలు చేస్తున్న నేపథ్యంలో ఆ శాఖ ముఖ్య కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఉద్యోగ సంఘాల నేతలతో చర్చించారు. అనంతరం నేడు వెలగపూడి సచివాలయంలో ఉద్యోగ సంఘ నేతలు మంత్రి స్వామిని కలసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కూటమి కృషి చేస్తోందన్నారు. అన్ని అంశాలు పరిశీలించి ఉద్యోగులందరికీ మంచి చేస్తామని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ కమిటీ ప్రమాణస్వీకారం



శ్రీకాళహస్తి, అక్టోబర్ 10, :(ఎల్లో సింగం):

శ్రీకాళహస్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం శుక్రవారం ఘనంగా జరిగింది, పట్టణంలోని మహేష్ కళ్యాణ్ సభలో నిర్వహించిన ప్రమాణస్వీకార మహోత్సవానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, చైర్మన్ షేక్.ఖాదర్ బాషా, డైరెక్టర్లతో ప్రమాణం చేయించారు,ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడ్డ కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్, డైరెక్టర్లు,కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు, నూతనంగా ఎన్నుకోబడ్డ చైర్మన్ మరియు సభ్యులు పదవిని అలంకారంగా కాకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు, బ్యాంకు ఎదుగుదలకు కమిటీ సభ్యులు కృషి చేయాలని అన్నారు, ఖాతాదారులకు మెరుగైన సౌకర్యాలు,సేవలు అందించాలని తెలియజేశారు, యువతకు, రైతులకు ఆదుకునే విధంగా బ్యాంకు పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యం.బి.యు లో ఘనంగా మోహన్ మంత్ర

చంద్రగిరి (ఎల్లో సింగం):

చంద్రగిరి మండలం ఎ. రంగంపేట సమీపంలోని సాయినాథ్ నగర్ లో గల మోహన్ బాబు విశ్వవిద్యాలయ విద్యాసంస్థల్లో శుక్రవారం నిర్వహించిన మోహన్ మంత్ర ధూమ్ ధామ్ గా జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి యంబియు ప్రో ఛాన్సులర్ మంచు విష్ణు మాట్లాడుతూ ఈ కళాశాలలో నాకు ఎంత హక్కు ఉందో విద్యార్థులకు కూడా అంత హక్కు ఉందని తెలిపారు. యం.బి.యు లో ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహించే విద్యార్థుల సాంస్కృతిక వేడుక అయిన ఈ మోహన్ మంత్ర



కార్యక్రమంలో వేలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.